ఈనాడు అమరావతి

మంగళవారం 29 ఆగస్టు 2017 | 20 పేజీలు

రక్త కన్నీరు

పేద రోగులకు భారంగా మారుతున్న సేకరణ

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆలస్యమవుతున్న శస్త్రచికిత్సలు

ప్రైవేటు కేంద్రాల నుంచి తేవడం తలకు మించిన భారం

'తణుకుకు చెందిన శివన్నారాయణకు ప్రమాదం జరగడంతో కడుపులో గాయమైంది. ఏలూరు ఆసుపత్రికి తీసుకెళ్లడంతో పరిస్థితి విషమంగా ఉందని విజయవాడ ఆసుపత్రికి పంపించారు. శస్త్రచికిత్స చేయాలని ఇక్కడి వైద్యులు చెప్పారు. ఐదు యూనిట్ల రక్తం ఏర్పాటు చేసుకోమని సూచించారు. శివన్నారాయణ బ్లెడ్ గ్రూప్ ఓ నెగెటివ్. విజయవాడలో వీరికి తెలిసిన వాళ్లెవరూ లేరు. బంధువులు అన్ని మార్గాల ద్వారా ప్రయత్నించారు. ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రం ఉన్నా.. అక్కడ రక్తం అందుబాటులో లేదు. దీంతో ప్రైవేటు రక్తనిధి కేంద్రాల్లో ప్రయత్నించగా.. యూనిట్‌కు రూ.850 చెల్లించడంతో పాటు ఎవరైనా దాతను తీసుకొస్తేనే ఇస్తామన్నారు. డబ్బులు చెల్లించడమే కష్టమంటే.. దాతలను సైతం ఎక్కడి నుంచి తేవాలో తెలియక.. శివన్నారాయణ బంధువులు విలవిలలాడారు.'

ఈనాడు, విజయవాడ

విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం కొరత వల్ల ప్రస్తుతం శస్త్రచికిత్సలు ఆగిపోయే పరిస్థితి తలెత్తుతోంది. ప్రధానంగా నెగెటివ్ బ్లడ్ గ్రూపులకు సంబంధించిన రక్తం అవసరమైతే రోగులు, బంధువుల బాధలు వర్ణనాతీతం. దీంతో ప్రైవేటు రక్తనిధి కేంద్రాలే దిక్కుగా మారుతున్నాయి. పాత, కొత్తాసుపత్రుల్లో నిత్యం 25కు పైగా శస్త్రచికిత్సలు జరుగుతుంటాయి. చుట్టుపక్కల నాలుగు జిల్లాల నుంచి పేద రోగులు ఇక్కడికి వస్తుంటారు. నెలవారీ కనీసం 800 వరకూ శస్త్రచికిత్సలు ఉంటాయి. ఒక్కో శస్త్రచికిత్సకు మూడు నుంచి ఆరు యూనిట్ల రక్తం అవసరమవుతుంది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండడం, రక్తస్రావం అధికంగా అయ్యే సందర్భాలలో 10 నుంచి 12 యూనిట్లు సైతం ఎక్కిస్తుంటారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేదే.. పేదరోగులు. వీరికి రక్తం ఏర్పాటు చేసుకోవడం తలకుమించిన భారంగా మారుతోంది. ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో అందుబాటులో (మిగతా 19లో)



ఐదవ సౌత్‌జోన్ సెపక్‌తక్ర పోటీలు సోమవారం విజయవాడలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. వివిధ రాష్ట్రాల క్రీడాకారులు తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఓ క్రీడాకారుడి విన్యాసాన్ని చిత్రంలో చూడవచ్చు.

..9లో

తెలుగు పదం... వెలుగు పథం

మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనాలు.. మధ్యపేజీల్లో

డీఎంఆర్‌సీతో తెగదెంపులు 19లో

నేటి నుంచి పాఠశాల క్రీడల ఎంపికలు

విజయవాడ క్రీడలు: జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య (అండర్-19) ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుంచి పలు క్రీడాంశాల్లో జిల్లా జట్లను ఎంపిక చేస్తామని ఆ సమాఖ్య ఛైర్మన్ ఆనంద్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్ శేషుబాబు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో ఉదయం 9 గంటలకు బాక్సింగ్, తైక్వాండో, 30వ తేదీన ఉదయం 9 గంటలకు హాకీ, 31వ తేదీన ఉదయం 9 గంటలకు ఫుట్‌బాల్, హనుమాన్‌పేటలోని లైలా గంగరాజు రైఫిల్ షూటింగ్ రేంజ్‌లో 31న ఉదయం 9 గంటలకు రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు.



నందిగామలో నిర్మించిన ఇండోర్ స్టేడియం

క్రీడా వికాసం ఎలా సాధ్యం?

శిక్షణ లేక కేంద్రాలు వెలవెల
నేడు జాతీయ క్రీడా దినోత్సవం

నందిగామ(గ్రామీణం), న్యూస్‌టుడే

రూ. కోట్లతో క్రీడా వికాస కేంద్రాలు (మినీ స్టేడియాలు) నిర్మించారు. కోచ్‌లను నియమించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. అన్ని వసతులతో స్టేడియాలు నిర్మించినా క్రీడల్లో శిక్షణ కరవైంది. వాటికి ఇన్‌ఛార్జిలను నియమించలేదు. ఇండోర్ స్టేడియాల్లో అన్ని వసతులు ఉన్నా క్రీడాకారులు ఉపయోగించుకోలేని దుస్థితి. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మినీ స్టేడియాల దుస్థితిపై కథనం.

గుంటూరు జిల్లాలో..

గుంటూరు జిల్లా పొన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మినీ స్టేడియం ప్రారంభించి ఏడాదైనా ఇక్కడ కోచ్ లేరు. సత్తెనపల్లిలో మినీ స్టేడియం నిర్మించడానికి రూ. 2 కోట్లు మంజూరైనా పనులు మధ్యలో నిలిపివేశారు. పది ఎకరాల్లో పెద్ద స్టేడియం నిర్మించడానికి స్పీకర్ కోడెల శివప్రసాదరావు కృషి చేస్తున్నారు.

100 మంది కోచ్‌ల నియామకానికి శాప్ కృషి

రాష్ట్రవ్యాప్తంగా క్రీడా వికాస కేంద్రాల్లో 100 మంది కోచ్‌లను నియమించడానికి శాప్ అధికారులు కృషి చేస్తున్నారు. విజయవాడ కృష్ణలంక, మచిలీపట్నంలో కేంద్రాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించా. ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో వీటిని నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కువ స్థలం ఉన్నచోట అకాడమీలు ఏర్పాటు చేస్తున్నారు. క్రీడావికాస కేంద్రాలకు ఇన్‌ఛార్జిలను నియమించి క్రీడల్లో శిక్షణ సాగేలా చర్యలు తీసుకుంటాం.

-బి.శ్రీనివాసరావు, డీఎస్‌డీవో, కృష్ణా జిల్లా

రూ. కోట్లలో వ్యయం

కృష్ణా జిల్లా నందిగామలో రూ.2.25 కోట్లతో, తిరువూరులో రూ.2.10 కోట్లతో క్రీడా వికాస కేంద్రాలు నిర్మించి ప్రారంభించారు. ఆవరణలో కబడ్డీ, ఖోఖో, షటిల్ కోర్టులు, 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్ వంటి వసతులు కల్పించారు. ఇండోర్ స్టేడియాలు నిర్మించారు. టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో తర్ఫీదుకు వీలుంది. వీటిల్లో ఆధునికమైన మల్టీ పర్పస్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు శిక్షణ కరవైంది. జగ్గయ్యపేటలో స్టేడియం నిర్మాణం పూర్తికావస్తోంది. నందిగామ, తిరువూరులో వీటిని ప్రారంభించి ఏడాదైనా కోచ్‌లను నియమించకపోవడంతో కళావిహీనంగా మారాయి. నందిగామ క్రీడా వికాస ప్రాంగణం నడక సాగించే వారికి బాగా ఉపయోగపడుతోంది. ఇక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో 587 మంది విద్యార్థులు చదువుతున్నారు. కళ్లెదుటే కేంద్రం ఉన్నా క్రీడల్లో శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలో పీఈటీ, ఫిజికల్ డైరెక్టర్ లేరు. హేతుబద్ధీకరణలో పీఈటీ పోస్టు తొలగించారు. పీడీ పోస్టులో ఎవరూ చేరడం లేదు. స్టేడియంలో కోచ్‌లుంటే వీరికి శిక్షణ ఇవ్వడానికి వీలుపడేది. క్రీడా వికాస కేంద్రం ప్రారంభం రోజున శాప్ ఛైర్మన్ బంగారురాజు ఇక్కడ కబడ్డీ అకాడమీ ఏర్పాటుతోపాటు ఇద్దరు కోచ్‌లను నియమిస్తామని హామీ ఇచ్చారు. ఇదే ప్రాంగణంలో దుకాణాలు నిర్మించి వీటిపై అద్దెల ఆదాయం స్టేడియాల నిర్వహణకు ఇవ్వాలని ప్రతిపాదించారు. దుకాణాలకు బహిరంగ అద్దె పాటలు నిర్వహించలేదు.

శిక్షణ కొనసాగించేలా చర్యలు

క్రీడా వికాస కేంద్రాల్లో పలు రకాల క్రీడల్లో శిక్షణలు కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నాం. తెనాలి స్టేడియంలో ఇద్దరు కోచ్‌లు ఉన్నారు. నరసరావుపేటలో స్టేడియం పాఠశాల ఆవరణలో ఉండటంతో పీఈటీలు క్రీడలు నేర్పిస్తున్నారు. మాచర్ల, సత్తెనపల్లిలో స్టేడియం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. తెనాలి, నరసరావుపేట, పొన్నూరులో మినీ స్టేడియాలు వినియోగంలోకి వచ్చాయి. ప్రభుత్వం కోచ్‌లను నియమించాల్సి ఉంది.

-మహేష్, డీఎస్‌డీవో, గుంటూరు జిల్లా


స్టేడియంలోని 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్

రాష్ట్ర స్థాయి పోటీలకు జూడో జట్టు ఎంపిక


ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన జిల్లా క్రీడాకారులతో జిల్లా సంఘం అధికారులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 1వ తేదీ నుంచి 3 రోజుల పాటు ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్టును ఆ సంఘం ప్రధాన కార్యదర్శి నామిశెట్టి వెంకట్ సోమవారం ప్రకటించారు. జట్టు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి.

★ **బాలికల విభాగంలో** ఎస్‌కే కరిష్మా, ఎస్‌కే రేష్మా, బాజీ షరీఫా, నస్రీన్, ఆర్. యస్మిత, షాహిన్ సుల్తాన్, కె.వెన్నెల, జి. అశ్విని, ఎ.సురేఖ, పి.హరిత, ఎన్.ప్రభావతి, జి.ఉషశ్రీలు ఎంపికయ్యారు.

★ **బాలుర విభాగంలో** వై.మోహన్ మణికంఠ, పి.చిన్ని సత్యనారాయణ రాజు, ఎ.గగన్ సాయి, పి.రాము, శశివర్ధన్‌రెడ్డి, జి.జితేంద్ర నాగసాయి, ఆర్.అజయ్, పి.ప్రసాద్, ఎ.నితిన్, బి.వెంకటేష్, ఎం.వరప్రసాద్, టి.నవీన్‌లు ఎంపికయ్యారు.

ఆధ్యాత్మిక కేంద్రానికి స్థలం కేటాయించాలని వినతి


సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్‌తో సమావేశమైన స్వామినారాయణ్ సంస్థ ప్రతినిధులు

విద్యాధరపురం(విజయవాడ), న్యూస్‌టుడే: విజయవాడలోని ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో బోచాసన్‌వాసి అక్షర పురుషోత్తం స్వామి నారాయణ్ సంస్థ (బీఏపీఎస్) ప్రతినిధులు కమిషనర్ చెరుకూరి శ్రీధర్‌తో సోమవారం సమావేశమయ్యారు. రాజధాని అమరావతిలో దిల్లీలోని అక్షరధామ్ తరహాలో ఆధ్యాత్మిక కేంద్రం నిర్మాణం చేపట్టేందుకు 30 ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. ప్రాజెక్టు నివేదిక సమర్పిస్తే పరిశీలించిన తరువాత నిర్ణయాన్ని వెల్లడిస్తామని కమిషనర్ శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌డీఏ ప్రత్యేక కమిషనర్ రామమనోహరరావు, ఆర్థిక విభాగం డైరెక్టర్ నాగిరెడ్డి, కోఆర్డినేటర్ పీయూష్ సేట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు... జారిపోతున్నాయ్



రైళ్ల కారణంగా విజయవాడ డివిజన్లో జరిగిన మొత్తం మరణాలు 300కుపైనే (2016-2017 ఆగస్టు వరకు).

తలుపుల నుంచి పడి చనిపోయినవారు 100 మందికిపైనే

రైలు పట్టాలు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకున్నవారు 50 మంది వరకు.

పట్టాలపై ఆత్మహత్య చేసుకున్నవారు 50కిపైనే..

జనరల్ బోగీల్లో కిక్కిరిసిన ప్రయాణాలతోనే ప్రమాదం
పోలీసు డివిజన్‌లో ఏడాది కాలంలో 111 మంది దుర్మరణం

రైల్వేస్టేషన్ (విజయవాడ), న్యూస్‌టుడే

సరదాగా సాగాల్సిన రైలు ప్రయాణాలు విషాదాంతమవుతున్నాయి.. కిక్కిరిసిన రైలు బోగీలే యమదూతల్లా తయారయ్యాయి. రిజర్వేషన్ ఛార్జీలు భరించలేకనో...హడావుడిగా బయలుదేరాల్సిన పరిస్థితి వల్లనో చాలామంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణాలు చేస్తున్నారు. తీరా బోగీ దగ్గరకు వచ్చేసరికి అవన్నీ కిక్కిరిసిపోయి ఉంటున్నాయి. ఇక చేసేది లేక, కాలుమోపే సందే లేకున్నా ఏదోలా కష్టపడి లోనికి చేరుకుంటున్నారు. అక్కడ గాలి తగలక ఇబ్బంది ఏర్పడితే తలుపుల వద్దకు వస్తున్నారు. అలా రావడమే వారి ప్రాణాలకు ముప్పు తెస్తోంది. వేగంగా కదిలే రైలు నుంచి ఏ క్షణంలో ఏ కుదుపు వస్తుందో తెలియదు. అప్రమత్తంగా లేని క్షణాన తలుపుల వద్ద నిల్చున్న ప్రయాణికుల ప్రాణాలు గాలలో కలిసిపోతున్నాయి. అదుపుతప్పి రైలు నుంచి జారిపడి ప్రాణాలు కోల్పోయినవారిలో 80 శాతం మంది బోగీల్లో సీట్లులేక, రద్దీని తట్టుకోలేక తలుపుల వద్దకు వచ్చినవారేనని రైల్వే పోలీసుల విచారణలో స్పష్టమవుతోంది. అలా ఈ ఏడాది రైల్వే పోలీసు డివిజన్ పరిధిలో 111 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

విజయవాడ నుంచి రోజూ 350కిపైగా ఎక్స్‌ప్రెస్, ప్యాసింజరు, ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగిస్తుండగా లక్ష మందికిపైగా ప్రయాణాలు చేస్తున్నారు. ఇందులో 40శాతానికిపైగా జనరల్ బోగీల్లోనే ప్రయాణిస్తున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. వేసవి, పండగ సీజన్లలో రైళ్లలో కాలు మోపేందుకు కూడా చోటు లేకపోవడంతో మరుగుదొడ్లతోపాటు లగేజీ, బోగీ డోరు వద్ద నిలబడి, కూర్చుని ప్రయాణిస్తున్నారు. చాలావరకు జనరల్ బోగీలన్నీ కిక్కిరిసే ఉంటాయి. ఈ రైళ్లను చూసి జనరల్‌లో ఎక్కేందుకే చాలామంది జంకుతుంటారు. ఇలా కిక్కిరిసి ఉండే జనరల్ బోగీలే జనాల ప్రాణాలు తీస్తున్నాయి. ఈ మరణాలన్నీ రైల్వే పోలీసుల రికార్డుల్లో నమోదవుతుంటాయి. విచారణ లోతుల్లోకి వెళ్తే నిగూఢ విషయాలు చాలానే బయట పడుతున్నాయి. విజయవాడ డివిజన్ పరిధిలో 2016 సంవత్సరం ప్రారంభం నుంచి రైలు నుంచి జారిపడినవారు 100 మంది వరకు ఉన్నారు. ఇందులో 80 మంది వరకూ మగవారే. అందులోనూ చనిపోయినవారంతా 25-50 ఏళ్ల మధ్య వయస్కులే కావడం విశేషం.

కుదుపులు... మలుపులే కారణం..

రైల్లోంచి జారిపడటమంటే ఊరికే పడిపోవడమని కాదు. దానివెనకా కొన్ని కారణాలు కనిపిస్తున్నాయి. సాధారణంగానే పట్టాలు మలుపులు తిరిగేచోట రైలు ఒక పక్కకు కాస్త ఒరిగి ప్రయాణిస్తుంది. ఈ సమయంలో చేతులు జారిపోవడంలాంటి ఘటనలు కనిపిస్తున్నాయి. జనరల్ బోగీల్లో వందల కిలోమీటర్లు కూర్చునే ప్రయాణించడం.. ముఖ్యంగా రాత్రి సమయాల్లో నిద్రలోకి జారుకొని పడినవారంతా క్షణాల్లోనే అక్కడికక్కడే ఊపిరి వదులుతున్నారు. వారి మృతదేహాలు ముళ్లపొదల్లోకి విసిరేసినట్లుగా ఉండడం, కంకరలో ఈడ్చుకుపోయి భయానకంగా తయారవడం జరుగుతోంది. ఇలా మృతి చెందుతున్న వారి వివరాలు కూడా పోలీసులకు చిక్కడం లేదు. మృతి చెందిన వెంటనే దొంగలు మృతుల జేబుల్లో పర్సులు, చేతి, మెడకు ధరించిన బంగారాన్ని దోచుకుపోతున్నారు. దీంతో రైల్వే పోలీసులు గుర్తు తెలియని మృతదేహాలుగా కేసు నమోదు చేస్తున్నారు. ఈ ఏడాది జారిపడిన ఘటనల్లోని మరణాల్లో 20 శాతం వరకూ సరదాల కోసం నిల్చుని, మద్యం తాగి తలుపు వద్దకొచ్చి నిల్చుంటున్న వారు. అలాగే కదులుతున్న రైలును అందుకొంటూ జారిపోయినవారూ ఉన్నారు.

బీమా అంతంత మాత్రమే...

రైలు ప్రమాదం జరిగినప్పుడో, రైలులోంచి జారిపడితేనో బీమా వర్తిస్తుంది. కానీ విజయవాడ డివిజన్ పరధిలో జారిపడి మృతిచెందినవారిలో కనీసం 30 మందికి కూడా బీమా రాలేదని స్పష్టమవుతోంది. మరణించినవారి దగ్గర రైల్వే టిక్కెట్ దొరకితేనే బీమా వర్తింపజేస్తున్నారు. టికెట్ దొరకని పక్షంలో బీమా రాదని కరాఖండీగా చెప్పేస్తున్నారు. రైల్లోంచి పడిపోయినప్పుడు ఆ వ్యక్తి కొన్ని మీటర్ల వరకు లాక్కుని వెళ్లడం. లేదా విసిరేసినట్లు ఉండడం జరుగుతోంది. ఈ ప్రమాదంలో టిక్కెట్టు కూడా ఎక్కడో జారిపోయే ప్రమాదం ఉంది. పర్సులు దొంగిలించడం వల్ల కొన్ని చోరులపాలవుతున్నాయి. కానీ రైల్వే శాఖ ఇవేవీ పట్టించుకోవడంలేదు. జారిపడి మరణించిన వారికి రూ. 5లక్షలు బీమా వర్తింపచేస్తున్నారు. ఆ బీమాని దక్కించుకునేందుకు పలు కుటుంబాలు ప్రత్యేక లాయర్లను పెట్టుకుని రైల్వే ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి. కనీసం 3 నుంచి ఐదేళ్లపాటు పోరాడితే కానీ బీమా మొత్తం చేతికి అందడం లేదు. ఎక్కువ మంది ప్రయాణికులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉండడంతో తిరిగే ఓపికలేక మిన్నకుండిపోతున్నారు.

72 సీట్లకు 400 మంది పోటీ

ఏ జనరల్ బోగీ తీసుకున్నా 72 సీట్లు మాత్రమే ఉంటాయి. అంటే అంతే మంది ప్రయాణించాలని అర్థం. కానీ రైల్వే పోలీసుల అంచనాల ప్రకారం ప్రతీ రైలు బోగీకి 300-400 మంది పోటీపడుతున్నారు. వేలాడుతూ సాగించే ప్రయాణాలు కూడా ఉన్నాయి. జనరల్ బోగీల్లో సీట్లు దొరక్క, మహిళలు, వికలాంగుల ప్రత్యేక బోగీల్లోనూ చోటు సంపాదించేందుకు ఎక్కువమంది పోటీ పడుతున్నారు. అందుకే ప్రతి రైలూ కిక్కిరిసిపోతోంది. ముఖ్యంగా పండగ, వేసవి సీజన్లలో విజయవాడ నుంచి బయలుదేరే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, అలాగే హౌరా, బెంగళూరు, సికింద్రాబాద్ వెళ్లే రైళ్లలో కిటకిటలాడుతూ బోగీలకు వేలాడుతుంటారు. విశాఖ మీదుగా రోజుకు 220 దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. రైలు డ్రైవర్లు, గార్డులు, పోలీసులు వారించినా గత్యంతరం లేక వినే పరిస్థితుల్లో ఉండడం లేదు.

అవగాహన కల్పిస్తున్నాం

జనరల్ బోగీల తలుపుల వద్ద కూర్చో వద్దని ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నాం. ముఖ్యంగా రాత్రి సమయాల్లో రైళ్ల వద్దకు వెళ్లి పోలీసులు తప్పనిసరిగా డోరు వద్ద కూర్చుంటే లోపలికి పింపి డోర్లు వేస్తున్నారు. ప్రమాదంలో చనిపోయిన వారి వివరాలను సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నాం. సమస్యలు ఎదురైనా మృతుని కుటుంబానికి బీమా అందేలా తమ వంతు సహకారం అందిస్తున్నాం.

- రత్నరాజు, విజయవాడ జీఆర్పీ సీఐ

కళ్లు తెరుస్తారో లేదో...

సరిపడ బోగీలు పెంచాలని ఏళ్ల తరబడి ప్రయాణికులు, సంక్షేమ సంఘాలు, ప్రజాప్రతినిధులు దశాబ్దకాలంగా కోరుతూనే ఉన్నారు. ఇటీవల తూర్పుకోస్తా రైల్వే జీఎం ఉమేష్‌సింగ్ విశాఖలో సమావేశం నిర్వహించారు. రైళ్లలోనే ముందు, వెనుక కలిపి సగటున 4 వరకే జనరల్ బోగీలున్నాయి. కానీ ప్రయాణికులు మాత్రం సీట్ల సామర్థ్యానికి మూడు నుంచి నాలుగింతలు ప్రయాణించే పరిస్థితి ఉంది. ఈ అవస్థలు చూసైనా వారి మనసు కరగాలి.

విదేశాలను అనుసరిద్దాం

అమెరికా, చైనా, జపాన్ తదితర దేశాల్లో రైల్వేస్టేషన్‌లో తోపులాట అసలు ఉండదు. రైలు ప్లాట్‌ఫాంపైకి చేరుకోగానే పోలీసులు, రైల్వే సిబ్బంది ప్రయాణికులను క్రమపద్ధతిలో లైన్లో పంపిస్తారు. బోగీకి సరిపడా మాత్రమే అనుమతిస్తారు. పరధికి మించి ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే దించివేసి మరో రైల్లో పంపిస్తారు. ప్రయాణికులు డోరు వద్ద కూర్చుంటే పోలీసులు కేసులు నమోదు చేస్తారు. బోగీల వద్ద నిలబడి, కూర్చొని జరిగే ప్రమాదాల గురించి ఎనౌన్స్‌మెంట్ల ద్వారా వివరిస్తారు. దీంతో అక్కడ మరణాలు కూడా తక్కువగానే ఉంటాయి. వాటిని ఇక్కడ కూడా అమలు చేయాల్సిన అవసరం ఉంది.



మసాజ్ సెంటరు ముసుగులో వ్యభిచారం

- టాస్క్‌ఫోర్స్ దాడుల్లో గుట్టురట్టు
- ముగ్గురు నిర్వాహకుల పట్టివేత

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: హెయిర్ సెలూన్ పేరు పెట్టి గట్టుచప్పుడు కాకుండా మసాజ్ సెంటరు నడుపుతూ వ్యభిచారగృహం నిర్వహిస్తున్న ఒక ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రట్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న బెల్లా హెయిర్ స్టూడియో పేరుతో మూకర్ల రాంబాబు అనే వ్యక్తి సెలూన్ నిర్వహిస్తున్నారు. అయితే లోపల మసాజ్ సెంటరు నిర్వహిస్తూ బయట నుంచి యువతులను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ప్రసాద్, ఎస్సై శ్రీనివాస్‌లు తమ సిబ్బందితో దాడులు చేశారు. రాంబాబు పాయకాపురానికి చెందిన సిహెచ్. ఈశ్వరి, వాంబేకాలనీకి చెందిన కె. విజయలక్ష్మిలతో పాటు వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తేలింది. దీంతో వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఒక యువతికి విముక్తి కలిగించారు. వీరిని విచారణ నిమిత్తం గవర్నర్‌పేట పోలీసులకు అప్పగించారు.

ఇళ్లు ఇప్పిస్తామని మోసగించిన కేసులో ఒకరికి ఏడాది జైలు

విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ గృహాలను ఇప్పిస్తానంటూ బాధితుల వద్ద నుంచి నగదు తీసుకుని మోసం చేసిన కేసులో నిందితునకు ఏడాది జైలు, 10 వేల జరిమానాను విధిస్తూ చీఫ్ మెట్రోపాలిటన్ న్యాయస్థానం న్యాయమూర్తి భూపాల్ రెడ్డి సోమవారం తీర్పు చెప్పారు. విజయవాడలోని చిట్టినగర్‌కు చెందిన నిందితుడు కోటి నిరంజన్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తుంటానని నమ్మించి జక్కంపూడిలో ప్రభుత్వం నిర్మించే ఇళ్లు ఇప్పిస్తానని పటమట ప్రాంతంలో 8 మంది వద్ద నుంచి 2012లో ఒక్కొకరి నుంచి ముందుగా రూ. 15 వేలు తీసుకున్నారు. అనంతరం బాధితులు ఎలాంటి సమాచారం చెప్పకుండా నిందితుడు ఉండటంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పటమట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితునిపై నేరారోపణ రుజువు కావడంతో ఏడాది జైలు, జరిమానాను విధించారు.

బిల్లులు లేని రాగి తీగ స్వాధీనం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: సరైన బిల్లులు లేకుండా రాగి తీగను విక్రయిస్తున్న కైలాష్ మార్కెటింగ్ అనే సంస్థపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి బిల్లులు లేని రూ. 8లక్షల విలువైన కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఒక సంస్థ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ప్రసాద్, ఎస్సై శ్రీనివాస్‌లు తమ సిబ్బందితో దాడులు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల కథనం ప్రకారం... విజయవాడలోని వన్‌టౌన్‌కు చెందిన కైలాస్‌కుమార్ జైన్, దినేష్‌కుమార్ జైన్, ప్రవీణ్‌కుమార్ జైన్‌లు కైలాస్ మార్కెటింగ్ పేరిట కాపర్ బైండింగ్ వైరు విక్రయిస్తున్నారు. వీరు హైదరాబాద్‌కు చెందిన శ్రీ ప్రధాన్ మెటల్ సంస్థకు డీలర్ వద్ద రాగితీగను కొనుగోలు చేసే వారు. అయితే కొద్దికాలంగా వీరు శ్రీ ప్రధాన్ మెటల్ కంపెనీ నుంచి కాపర్‌వైరు కొనుగోలు చేయకుండా దిల్లీ నుంచి కొనుగోలు చేసి వాటిని తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. దీనిపై శ్రీపధాన్ మెటల్ సంస్థ ప్రశ్నించినా సరైన సమాధానం రాకపోవటంతో సదరు కంపెనీ ప్రతినిధులు విజయవాడ పోలీస్ కమిషనర్‌ను కలసి ఫిర్యాదు చేశారు. గౌతం సవాంగ్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రూ. 8లక్షల విలువైన 140 పెట్టెల రాగితీగను స్వాధీనం చేసుకున్నారు. కైలాస్‌కుమార్ జైన్, దినేష్‌కుమార్‌జైన్‌లను అదుపులోకి తీసుకుని వారిని విచారణ నిమిత్తం వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

సీఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీదేవి



సీఈవోకు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా కె.శ్రీదేవి బాధ్యతలు చేపట్టారు. బాపట్లలోని విస్తరణ శిక్షణ కేంద్ర వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న ఆమెను జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. జడ్పీలోని సీఈవో కార్యాలయంలో సోమవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీలోని వివిధ విభాగాలకు చెందిన సూపరింటెండెంట్లు, సిబ్బంది సీఈవోకు అభినందనలు తెలిపారు.

ప్రతి గ్రామం ఆదర్శం కావాలి

మీకోసంలో అధికారులకు సూచించిన కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులకు సూచించారు. మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టి ప్రజారోగ్యానికి భంగం లేకుండా చూడాలన్నారు. డెంగీ, మలేరియా జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్ టీకాలు 76 శాతం పూర్తయ్యాయని సెప్టెంబరులో నూరు శాతం పూర్తి చేయాలన్నారు. సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను తొలిగా పెదపారుపూడి, నిమ్మకూరు, ఆత్కూరు గ్రామాల్లో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఎక్స్‌నోరా సైకిల్ రిక్షా ద్వారా ఇంటింటి నుంచి చెత్త సేకరించాలని, మూడు గ్రామాల్లో నూరు శాతం సీసీ రహదారులు నిర్మించేలా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

కమాండ్ కమ్యూనికేషన్ కేంద్రం ఏర్పాటు

కలెక్టరేట్ ప్రాంగణంలో కమాండ్ అండ్ కమ్యూనికేషన్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రం ఏర్పాటు కోసం 1000చ.గ. స్థలం కేటాయిస్తే అందులో ప్రీ ఫ్యాబ్రికేటెడ్ భవనం ఏర్పాటు చేస్తారని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించి ఈ కేంద్రం నుంచే మానిటరింగ్ చేస్తారన్నారు. పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలు నూరుశాతం పరిష్కారం కావాలనీ, జిల్లాలో తొలిసారిగా చిన్నాపురంలో చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా 17 సమస్యలు గుర్తించగా 9 సమస్యలు పరిష్కారం అయ్యాయని, మిగిలినవి కూడా పరిష్కార దశలో ఉన్నాయని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకూ 1.93 కోట్ల మొక్కలు నాటామనీ, నవంబరు నాటికి 3 కోట్ల మొక్కల



మీకోసంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీలు

లక్ష్యం పూర్తికావాలన్నారు. జిల్లాకేంద్రమైన మచిలీపట్నంలో ట్రాఫిక్ సమస్య విషయంలో 10 రోజుల్లో మార్పు తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ-కార్యాలయ ప్రగతి అభినందనీయం

జిల్లాలో ఈ-కార్యాలయ ప్రగతి అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఆగస్టు నెలకు సంబంధించి రెవెన్యూ శాఖలో 23 వేలు, పంచాయతీరాజ్‌లో 15వేలు, జిల్లా పరిషత్‌లో 5 వేల దస్త్రాలు పరిష్కరించారన్నారు. జిల్లా ఆసుపత్రిలో ప్రైవేటుగా నియమించిన ఇద్దరు స్ట్రెచ్చర్ బాయ్స్‌కు వేతనం ఇచ్చేందుకు తమ నెల వారీ జీతాల నుంచి రూ.8 వేల చొప్పున డీఎం హెచ్‌వో టీవీఎస్ఎన్ శాస్త్రి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జయకుమార్‌లు సమకూర్చిన చెక్కును కలెక్టర్ పంపిణీ చేశారు. తొలుత జేసీ గంధం చంద్రుడు మాట్లాడుతూ పల్లెనిద్ర గొప్ప కార్యక్రమని పేర్కొంటూ ప్రభుత్వ పథకాల లబ్ధి పొందని వారిపై దృష్టి సారించాలని సూచించారు. అందరికి కనీస విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పించేలా చూడాలని చెప్పారు. జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్, జేసీలు అర్జీలు స్వీకరించారు. పలువురు వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం లభించేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.

మీకోసం..అర్జీల పరిష్కారంలో ప్రథమ స్థానం

విజయవాడ సబ్‌కలెక్టరేట్: ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో దాఖలవుతున్న అర్జీల పరిష్కారంతో పాటు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నట్లు కలెక్టరు లక్ష్మీకాంతం సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. మీకోసంలో 12,22,385 అర్జీలు రాగా, వీటిలో 12,16,178 అర్జీలను (99.49 శాతం) పరిష్కరించి, మొదటి స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో కాలం చెల్లిన అర్జీలు 40 వేల వరకూ ఉండగా, వీటిలో 1200 అర్జీలు మినహా మిగతా వాటిని పరిష్కరించి మొదటి స్థానంలో ఉన్నట్లు వివరించారు. రోజు వారీ దూరవాణి సదస్సులు, సమీక్షల ద్వారా అర్జీల పరిష్కారంలో సత్ఫలితాలను సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి దూరవాణి సదస్సు అనంతరం, నగరంలోని తమ విడిది కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టరు మాట్లాడారు. ప్రతి గ్రామంలో నర్సరీలను పెంచి, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణంపై ప్రతి గురువారం సమీక్షలను నిర్వహించి, వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.

విద్యుత్తు ఒప్పంద కార్మిక సంఘాల సమ్మె నోటీసు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: విద్యుత్తు ఒప్పంద కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 30 తరువాత ఏ రోజైనా సమ్మె చేపట్టనున్నట్లు విద్యుత్తు ఒప్పంద కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి. సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం సాయంత్రం విద్యుత్తు ఎస్ఈ ఎన్.వెంకటేశ్వర్లును కలుసుకుని సమ్మె నోటీసు ఇచ్చినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఒప్పంద కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మీటరు రీడర్లు, బిల్‌కలెక్టర్లకు పీస్ రేటు రద్దు చేసి సమానపనికి సమానవేతనం



విద్యుత్తు ఎస్ఈ ఎన్.వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసు ఇస్తున్న వివిధ కార్మిక సంఘాల నాయకులు

ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల నష్టపరిహారం చెల్లించాలని సంస్థలో ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్మికులందరినీ ఈపీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం నిమిత్తం ఆగస్టు 16న ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీలకు, ఆగస్టు 23న ఎస్పీడీసీఎల్, ఈపీడీసీఎల్ సీఎండీలకు రాష్ట్ర ఐక్య కార్యాచరణ వేదిక సమ్మె నోటీసులు అందించినట్లు తెలిపారు. తాజాగా కృష్ణా జిల్లాలోని విద్యుత్తు ఒప్పంద కార్మిక సంఘాల తరపున ఎస్ఈ, సీఈలకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎం.బాలకాశి, ఎన్.హెచ్.శ్రీనివాస్, వై.నరసింహారావు, ఎల్.రాజు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 88, రిటైల్ ధర - 103, చికెన్ విత్ స్కిన్ -144, చికెన్ స్కిన్‌లెస్ - 170 అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 95, 103, 114 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

సంస్కృతి పరిరక్షణకు కృషి



ప్రసంగిస్తున్న మంత్రి శ్రీనివాస్, పక్కన కచేరి చేస్తున్న మల్లాది సోదరులు

సత్యనారాయణపురం, (విజయవాడ) న్యూస్‌టుడే: భారతీయ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంకితభావంతో కృషి చేస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల ప్రాంగణంలో జరిగిన మల్లాది సోదరులు శ్రీరాం ప్రసాద్, రవికుమార్‌ల గాత్రయుగళ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటితరం వారికి ప్రాచీన సంస్కృతిపై అవగాహన లేకపోవడం సమాజానికి మంచిది కాదన్నారు. పాశ్చాత్య సంస్కృతిపై వ్యామోహం పనికిరాదన్నారు. ముఖ్యంగా యువత ఈవిషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండి సనాతన సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూచిపూడి నృత్యానికి ఇచ్చే ప్రాధాన్యాన్ని, సంగీతానికి కూడా ఇచ్చే విధంగా కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో మోదుమూడి సుధాకర్, డాక్టర్ జి.వి.ఎస్ చౌదరి, డాక్టర్‌మన్నెం గోపీచంద్, సి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కచేరి... మల్లాదిసోదరులు తమ గాత్ర యుగళంతో శ్రోతలకు శ్రవణానందం కలిగించారు. పలువాగ్గేయకారుల రచనలు, జలజాక్షి, రంగనాదుడే, కోటినదులు వంటిపలు కీర్తనలను ఆలపించి సంగీత ప్రియులను అలరించారు.

గన్నవరం

నేటి ధర్నాను జయప్రదం చేయండి

కొండపావులూరు (గన్నవరం), న్యూస్‌టుడే : నూతన పించన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు జోజయ్య, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ కోరారు. సోమవారం వారు కొండపావులూరు గ్రామంలో సమావేశం నిర్వహించారు. ధర్నాకు తరలిరావాలని కోరారు.

గన్నవరంలో సినిమాలు

శ్రీవెంకటేశ్వర - వివేకం
శాంతి - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

గన్నవరం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 28వ తేదీ వరకు నమోదు చేసుకున్న వారికి 29న గ్యాస్ సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునే వారు 96660 23456కు ఫోన్ చేయాలి.

సభ్యత్వ నమోదు కార్యక్రమం

కేసరపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే : ప్రభుత్వం పీఆర్‌డీ ఎరియర్స్ చెల్లించాలని ఐక్యోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం నాడు మండలంలోని దావాజిగూడెం, కేసరపల్లి, గన్నవరం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో యూటీఎఫ్ నాయకులు పర్యటించారు. పాఠశాల సమస్యల అధ్యయనం, సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షులు బత్తుల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి మరీదు వరప్రసాద్, నాయకులు భగీరథ, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా శ్రేణుల విజయోత్సవం!


గన్నవరంలో సంబరాల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు


హనుమాన్‌జంక్షన్ కూడలిలో తెదేపా శ్రేణులు సంబరాలు


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న తెదేపా నాయకులు

గన్నవరం, న్యూస్‌టుడే : నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించటంతో సోమవారం గన్నవరంలో తెదేపా శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు. స్థానిక తెదేపా నియోజకవర్గ కార్యాలయం నుంచి ప్రదర్శనగా గాంధీ బొమ్మ కూడలి వరకు చేరుకునఆనరు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చారు. కేక్ కోసి అందరికీ పంచారు. తెదేపా మండల అధ్యక్షుడు పటమట సురేష్ మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించారని, సీఎం చంద్రబాబునాయుడు సమర్థతకు పట్టం కట్టారని చెప్పారు. వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, ఎంపీపీ పత్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాని, వైస్ ఎంపీపీ పరంధామయ్య, బుద్ధవరం సహకార సంఘం అధ్యక్షులు శివ, సీనియర్ నాయకులు చిన్న, అబ్దుల్ కలాం, రఫీ, బోసు, నాగేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.

అల్లాపురం : నంద్యాలలో తెదేపా విజయం సాధించడంపై అల్లాపురంలో విజయోత్సవాలు నిర్వహించారు. గ్రామపార్టీ అధ్యక్షుడు డొక్కు సాంబశివ వెంకన్నబాబు,సర్పంచి అనగాని రవి, ఉప సర్పంచి వెంకటరత్నం, బాలశౌరి, చెంచుబాబు, విమల్ తదితరులు బాణసంచా పేల్చారు.

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించడంతో హనుమాన్‌జంక్షన్‌లో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవం నిర్వహించాయి. నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు చేతబూని ప్రదర్శనగా అభయాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నారన్న విషయం మరోసారి రుజువైందన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాల తర్వాత వైకాపా అధ్యక్షుడు జగన్ కనిపించరని విమర్శించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమాచనేని సత్యప్రసాద్, చెన్నుబోయిన శివయ్య, పార్టీ నాయకులు దయాల రాజేశ్వరరావు, కొల్లి వెంకట్రావు, సర్పంచులు కురిమిని శ్రీనివాసరావు, ఊబా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కట్టా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల విజయంతో సంబరాలు

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడంతో నున్నలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం నుంచి పురవీధుల్లో తెదేపా జెండాలతో ర్యాలీ చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మిఠాయిలు పంచారు. తెదేపా జిల్లా కార్యదర్శి పోలారెడ్డి సాంబిరెడ్డి, నాయకులు హనుమాన్, ఎంపీటీసీ టి.రాజారావు, జన్మభూమి కమిటీ సభ్యుడు సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉచిత శిక్షణ

విజయవాడ గ్రామీణ, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పథకం, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ద్వారా యువతకు సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తోందని ట్రైలాజిక్ సాఫ్ట్ సెల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్(హైదరాబాద్) ఎండీ, డైరెక్టర్ సిరిమళ్ల రవికుమార్ తెలిపారు. జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, వెబ్ డెవలపర్‌లలో ఉచిత శిక్షణ, భోజనం, వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తయిన వారికి చెన్నై, హైదరాబాదు, బెంగళూరు, పుణె నగరాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. డిగ్రీ(కంప్యూటర్స్), ఇంజినీరింగ్, ఎంసీఏ కోర్సుల్లో ఉత్తీర్ణులై ఉండాలి. ఆసక్తి గల వారు ఈ నెల 31వ తేదీలోపు 87120 20303, 87120 10404 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు


నగదు లెక్కిస్తున్న సిబ్బంది

రామవరప్పాడు (విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : విజయవాడ గ్రామీణ మండలం రామవరప్పాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీవెంకమ్మ పేరంటాళ్ల అమ్మవారి ఆలయంలో సోమవారం ఆలయ హుండీ లెక్కించారు. గత 102రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా.. రూ. 5,29,383 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి నూతక్కి సాంబశివరావు, ఇన్‌స్పెక్టర్ సుజన్, ఇతర అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అవగాహనతోనే ముప్పు నివారణ


అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకాధికారి సత్యనారాయణ

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలు క్షణాల వ్యవధిలోనే పెను ముప్పుని తెచ్చిపెడతాయని హనుమాన్‌జంక్షన్ అగ్నిమాపకాధికారి సత్యనారాయణ సూచించారు. సరైన అవగాహన ఉండి అప్రమత్తంగా వ్యవహరిస్తే వీటిని నివారించుకోవచ్చునని పేర్కొన్నారు. గత కొన్ని వారాలుగా పరిశ్రమలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం బాపులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు.

గుట్కా పొట్లాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్


అరెస్ట్ చేసిన నిందితుడితో పోలీసులు

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : నిషేధిత గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్న ఓ వ్యక్తిని హనుమాన్‌జంక్షన్ పోలీసులు పట్టుకున్నారు. శేరీనరసన్నపాలెం అడ్డరోడ్డు వద్ద 16వ జాతీయ రహదారిపై ఎస్సై తులసీధర్ సోమవారం మధ్యాహ్నం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై ఏలూరు వైపు నుంచి గన్నవరం వెళుతున్న ఓ వ్యక్తి తనిఖీలను గమనించి హడావుడిగా వెనక్కి తిరిగిపోయాడు. ఇది గమనించిన ఎస్సై వెంటనే అప్రమత్తమై అతడ్ని పట్టుకుని, వెనక ఉన్న మూటల్ని సోదా చేశారు. పెద్ద సంఖ్యలో గుట్కా ప్యాకెట్లు కన్పించడంతో అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. గన్నవరానికి చెందిన కొప్పర్తి వెంకన్న అనే ఇతడు తాడేపల్లిగూడెం నుంచి గుట్కా ప్యాకెట్లు కొనుగోలు చేసి తీసుకువస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. మొత్తం రూ. 22 వేల విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తులసీధర్ తెలిపారు.

ఏలూరు కాల్వ వద్ద భద్రతా ఏర్పాట్లు



ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎస్సై తులసీధర్

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : పెరికీడులో ఏలూరు కాల్వ వద్ద వినాయకుని నిమజ్జనాలు జరిగే ప్రదేశంలో ఎట్టకేలకు భద్రతా చర్యలు చేపట్టారు. 'నిమజ్జనం.. భద్రత శూన్యం' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి హనుమాన్‌జంక్షన్ ఎస్సై తులసీధర్ స్పందించారు. నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా తాను అక్కడ విధులకు వెళ్లానని, వెళ్లే ముందే పెరికీడు పంచాయతీకి లిఖితపూర్వకంగా నిమజ్జన ఏర్పాట్లు గురించి సూచనలు చేసినట్లు చెప్పారు. వారు కేవలం దీపాలు ఏర్పాటు చేసి సరిపెట్టారన్నారు. సోమవారం ఎస్సై దగ్గరుండి ప్రత్యేక శిబిరం పెట్టారు. నిమజ్జనం చేసే చోట ఏలూరు కాల్వలో రబ్బరు ట్యూబులు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉంచారు. నిమజ్జనాల సమయంలో తప్పనిసరిగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

క్రీడాకారులకు శిక్షణ శిబిరం

రేమల్లె(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం) : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో త్వరలో జాతీయ స్థాయి కుస్తీ(రెజ్లింగ్) పోటీలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రేమల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి సోమవారం దీనిని ప్రారంభించారు. ఎంపిక చేసిన క్రీడాకారులకు వ్యాయామోపాధ్యాయుడు మురళీ ఆధ్వర్యంలో తర్ఫీదునిస్తున్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ శిబిరం ప్రారంభించినట్లు మురళీ తెలిపారు.

ఉపాధ్యాయుల ఉదారత : రేమల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీయైన ఆరుగురు, కొత్తగా వచ్చిన 12 మందికి అభినందన సమావేశం నిర్వహించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌కుమార్ రూ. రెండు వేలు, ఉపాధ్యాయులు ఉమారామలక్ష్మి రూ. 5వేలు, ప్రమీల రూ. 5వేలు చొప్పున పాఠశాల అభివృద్ధికి విరాళంగా అందజేశారు.

నంద్యాల ఫలితంతో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ


ప్రారంభించిన ఎన్టీఆర్ విగ్రహం

అంపాపురం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : నంద్యాల ఉప ఎన్నికల ఫలితంతో బాపులపాడు మండలం అంపాపురంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యరూపం దాల్చింది. నంద్యాలకు అంపాపురానికి సంబంధం ఏంటనుకుంటున్నారా.. 16వ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న అంపాపురంలో తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థానిక నాయకులు సంకల్పించారు. వివిధ కారణాలతో నిర్మాణ పనులు ఇప్పటికీ కొలిక్కి రాలేదు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ ఏడాది మే28న విగ్రహాన్ని ఆవిష్కరించాలని భావించగా సాధ్యపడలేదు. పనులు పూర్తి కాకపోవడంతో ఈ ప్రక్రియ వాయిదా పడింది. కార్యకర్తలు తీవ్ర నిరాశ చెందారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా భారీ ఆధిక్యంతో గెలుపొందిన నేపథ్యంలో పలువురు కార్యకర్తలు ఈ ఉత్సాహంతో విగ్రహాన్ని ఆవిష్కరించేశారు.

గన్నవరం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మడిచర్ల(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : మడిచర్ల విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో సాధారణ నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా మంగళవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయమేర్పడుతుందని ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు. మడిచర్ల పరిధిలోని గృహ, వ్యవసాయ విద్యుత్తు వినియోగదార్లు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.

దమ్ము చక్రాలతో రహదారులు ధ్వంసం



రక్షణ కవచాలు లేకుండా వెళుతున్న దమ్ము ట్రాక్టర్లు

ఆరుగొలను (హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : దమ్ము చక్రాల తాకిడితో రహదారులు ధ్వంసమైపోతున్నాయి. మండలంలో ఇంకా నాట్లు పడాల్సిన పొలాలు దమ్ము చేసే క్రమంలో పలువురు రైతులు, ట్రాక్టర్ యజమానులు ఎలాంటి రక్షణ కవచాలు అమర్చకుండానే చక్రాలను ట్రాక్టర్‌కు బిగించి తీసుకువెళుతున్నారు. రహదారులు దెబ్బతినిపోతున్నాయి. పంచాయతీలు బాధ్యత తీసుకుని వీటిని నివారించాలని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖల అధికారులు చేసిన సూచనలు కొన్ని గ్రామాల్లో బేఖాతరవుతున్నాయి. సోమవారం ఆరుగొలనులో దమ్ము చక్రాల ట్రాక్టర్ ఇలాగే వెళుతుండగా, 'ఈనాడు' పాఠకుడొకరు చరవాణిలో చిత్రీకరించి పంపారు.

వినాయకా... వీడ్కోలిక

ప్రసాదంపాడు, న్యూస్‌టుడే : ప్రసాదంపాడులోని నందమూరి ప్రసాదరావు రోడ్డులో వినాయక చవితి పండుగ సందర్భంగా సందడి నెలకుంది. ఇక్కడ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డప్పులతో ప్రధాన వీధిలో ఊరేగించారు. డప్పు వాయిద్యాల మధ్య యువత, మహిళలు సందడిగా నృత్యాలు చేస్తూ.. ఊరేగింపు చేశారు. అనంతరం ఏలూరు కాలువలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. స్వామి వారి లడ్డూను వేలం వేయగా రాజేష్, కవిత దంపతులు రూ. 4,100కు పాడి దక్కించుకున్నారు. కాలనీలో ప్రసాదం పంచారు.



ప్రసాదంపాడు: విగ్రహ ఊరేగింపులో నిర్వాహకులు

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. నాలుగో రోజైన సోమవారం పలుచోట్ల నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. హనుమాన్‌నగర్, వేలేరు అడ్డరోడ్డు, నూజివీడు రోడ్డు ఇందిరానగర్, గుడివాడరోడ్డు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. పెరికీడులో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కోలాహలంగా నిమజ్జనానికి తరలించారు.



హనుమాన్‌జంక్షన్‌లో గాన లహరి



బాపులపాడులో వేలేరు రోడ్డులో ఉత్సవ పందిరిలో పూజలు

విద్యుత్తు తీగల చోరీలతో రైతుల బెంబేలు

కోడూరుపాడు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : కోడూరుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా వ్యవసాయబోర్ల వద్ద జరుగుతున్న విద్యుత్తు తీగల చోరీలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. శనివారం కోడూరుపాడులో, ఆదివారం శోభనాద్రిపురంలలో వరుస చోరీలు చోటుచేసుకున్నాయి. దాదాపు 30కు పైగా బోర్ల వద్ద ఆగంతకులు తీగలు కత్తిరించి రాగి అపహరించుకుపోయారు. బాపులపాడు మండల వ్యాప్తంగా గత కొన్నేళ్లుగా ఈ తరహా దొంగతనాలు పరిపాటిగా మారాయి. గతంలో కొయ్యూరు, బొమ్ములూరు, బాపులపాడు, వేలేరు గ్రామాల్లో ఈ విధంగానే దొంగలు స్వైర విహారం చేసి రైతులకు తీరని నష్టం చేకూర్చారు. పోలీసులు అప్రమత్తమై వీటిని నివారించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పల్లె కబుర్లు

ఉంగుటూరు, న్యూస్‌టుడే : మండలంలో మధిరపాడు, గారపాడు గ్రామాల్లో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు.

★ **తేలప్రోలు, ఇందుపల్లి (ఉంగుటూరు) :** మండల పరిధి తేలప్రోలులో రెండు చోట్ల, ఇందుపల్లి శివారు వెంకట్రామపురంలో ఒక విగ్రహ నిమజ్జన కార్యక్రమం మంగళవారం ఉందని ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

★ **ఉంగుటూరు :** కొయ్యగూరపాడు గ్రామంలో తాగునీటి చెరువును ఈవోపీఆర్‌డీ నరసింహారావు సోమవారం పరిశీలించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పరిశీలన చేశారు. చెరువులో బ్లీచింగ్ వేసి నీటిని శుద్ధి చేయాలని కార్యదర్శికి సూచించారు.



ట్రెండ్ మారుతోంది..ప్రపంచం ఆధునికతవైపు రాకెట్‌లా పరుగులు తీస్తోంది. దానిని అందిపుచ్చుకునేందుకు మనిషి కూడా క్షిపణిలా పరుగులు తీస్తున్నాడు. అయితే దీనిలో భాగంగా తన ఆరోగ్యంపై దృష్టి సారించడం లేదు. దీనితో ఏటేటా రోగుల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయి. వాటి తగ్గట్టుగా మరణాల సంఖ్యకూడా పెరగడం అందరినీ ఆందోళన కలిగిస్తోంది. ఇకనైనా అన్నీ వర్గాల ప్రజలు చిన్నపాటి..ఆధునిక..అనువైన.. ఎక్కడైనా..ఎప్పుడైనా.. చేసుకునేందుకు వీలైన వ్యాయామాలు వచ్చేశాయి. ఇంట్లో సరదాగా చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుని ఆనందంగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిపై న్యూస్‌టుడే ప్రత్యేక కథనం.

సరదాగా.. కొంగొత్తగా...

వ్యాయామంలో కొత్త తీరులు

ఎక్కడైనా ఎప్పుడైనా అందరికీ ఎంతో ఉపయుక్తం

అమరావతి ఫ్యూచర్స్

తాజాగా విడుదల చేసిన జాతీయ ఆరోగ్య ముఖచిత్రం-2017 నివేదిక ప్రకారం మన రాష్ట్రంలో జాతీయ సగటుకంటే వ్యాధుల వ్యాప్తి అధికంగా ఉంది. అధిక రక్తపోటుతో 36.50 శాతం, మధుమేహంతో 35.62 శాతం మంది బాధపడుతున్నారు. గుండెపోటు, క్యాన్సర్, క్షయ వ్యాధుల వ్యాప్తి కూడా అధికంగానే నమోదైంది. వీటికి కారణం శారీరక శ్రమ లేకపోవడం.. ఆహారపు నియమాలు పాటించకపోవడమే కారణమవుతుంది. రాష్ట్ర సగటుకంటే అధికంగా అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, క్యాన్సర్, క్షయ కేసులు మన నవ్యనగరి ప్రాంతంలో నమోదవుతున్నాయి.

★ అమరావతి పరిధిలోని గుంటూరు, కృష్ణా జిల్లాల్లో 30 లక్షల కుటుంబాలు.. సుమారు కోటిమంది జనాభా ఉంటే అందులో చిన్నారులు, యువతే 35 శాతం పైబడి ఉన్నారు. ఇక మహిళలు జనాభాలో సగానికంటే ఎక్కువగా ఉన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరికీ ప్రస్తుత యాంత్రిక జీవితంలో వ్యాయామం ఎంతో అవసరం. అయితే వ్యాధులు వ్యాప్తి చెందిన తర్వాత పరుగు, నడక, వివిధ క్రీడలు, జిమ్‌లో చెమటలు చిందిస్తున్న వారు ఎక్కువమంది ఉంటున్నారు. మొత్తం మీద ప్రతిరోజు వ్యాయామంచేసే వారు జనాభాలో 30 శాతం కూడా మించట్లేదు.

★ రోజువారీ వ్యాయమం అలవాటు ఉన్న వారు 4 నుంచి 3 గంటలపాటు తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. అయితే అందులో పిచ్చాపాటి కబుర్లకు ఎక్కువ సమయం వృథా అవుతుంది. ఊబకాయం బారినపడిన వారు కొవ్వు కరిగించి తమ శరీరాకృతిని మార్చుకోవాలని గంటలసేపు జిమ్‌ల్లో గడుపుతున్నారు. తిండి తినకుండా కడుపు మార్చుకుని కొత్త రోగాల బారినపడుతున్నారు. అవేమి లేకుండా 12 రకాల వ్యాయామాలను అతి తక్కువ సమయంలో ఆచరించి ఆరోగ్యాన్ని హిట్ చేసుకునే ఫిట్‌నెస్ మంత్రమిదే..

వచ్చేశాయ్: వ్యాయామంలో రకరకాల పద్ధతులున్నాయి.. ప్రస్తుతం ప్రపంచ దృష్టిని హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్(హెచ్ఐఐటీ) ఆకర్షిస్తోంది. ముద్దుగా జిమ్ అని పిలుచుకునే ఈ వ్యాయామం మనకు అలవాటైందే. చిన్నప్పుడు వేసిన గోడకుర్చీ.. గుంజిళ్ళు తీసినవే.. కాకుంటే దీనికి కాస్తంత ఆధునికత జోడించి ఫిట్‌నెస్ శిక్షకులు శిక్షణనిస్తున్నారు. ★ విజయవాడ, గుంటూరు నగరాల్లోని కొన్ని జిమ్‌లలో ఇలాంటి వ్యాయామ శిక్షణలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. వ్యాయామంలో కొత్త పద్ధతుల్ని ఆచరించే సాధకులు ఇప్పటికే దీన్ని ఆవపాసన పట్టేశారు.

ఇవి ప్రత్యేకతలు.. బహుళ ప్రయోజనాలు

❋ సాధారణ పద్ధతుల్లో 8 వారాలు వ్యాయామం చేస్తే కలిగే ప్రయోజనం హిట్‌తో రెండు వారాల్లోనే కనిపిస్తుందని ఆమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ ప్రచురించే హెల్త్ అండ్ ఫిట్‌నెస్ పత్రిక పేర్కొంది.

❋ 15 నిమిషాలు వ్యాయామంచేస్తే ఓ ట్రెడ్‌మిల్‌పై గంటసేపు వ్యాయామం చేసినట్లే.

❋ గుండె పనితీరు మెరుగుపడుతుందని.. హ్యూమన్ గ్రోత్ హార్మోన్(హెచ్‌జీహెచ్).. జీర్ణక్రియ మెరుగుపడేందుకు దోహదపడుతుందని ఆమెరికాలోకి ఓర్లాండోకు చెందిన హ్యూమన్ ఫర్మార్మెన్స్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన అధ్యయనంలో తేలింది.



జంపింగ్ జాక్స్ : మొత్తం శరీరానికి వ్యాయామం అవుతుంది. నిల్చున్నచోటే గెంతాలి. అనంతరం చేతులు పైకెత్తి.. కాళ్లు ఎడంగా ఉంచాలి. అచ్చం సూర్య నమస్కారాల్లో చేసినట్లే చేయాలి.



అబ్డోమినల్ క్రంచ్ : శరీరమంతటికి ఉపయోగకరమైంది. వెల్లకిలా పడుకుని కడుపు భాగం కదిలేలా కాళ్లు చేతులు దగ్గరగా.. దూరంగా కదిలించాలి.



స్టెప్-అప్ అన్‌టూ ఛైర్ : శరీరం మొత్తానికి ప్రయోజనకరం. ఎదురుగా కుర్చీ ఏర్పాటు చేసుకోవాలి. కాళ్లను ఒకదాని తర్వాత ఒకటిగా దాని మీద ఉంచాలి. మెట్లపై కూడా వేయవచ్చు.



3 పుష్ అప్ : శరీరంలోని పొట్ట పైభాగానికి మేలుచేసే వ్యాయామం. శరీరాన్ని నేలకు అభిముఖంగా ఉంచి.. చేతులమీద శరీరాన్ని కిందకు పైకి లేపాలి.



ప్లాంక్ : శరీరాన్ని ఏటవాలుగా ఉంచాలి. ఒకచేతి మీద భారం మోపుతూ భుజాల.. తలపైభాగాన్ని పైకి లేపాలి. శరీరాన్ని చేతిమీదే అన్చి మరో చేత్తో భుజం భాగాన్ని కదపాలి. ఒక చేతితో చేసిన తర్వాత రెండో చేత్తో చేయడంవల్ల ఛాతీ, భుజాలకు మంచి వ్యాయామం అవుతుంది.



వాల్ సిట్ : పొట్ట కింది భాగానికి మంచి కసరత్తు ఇది. గోడ కుర్చీ వేయడం లాంటిదే. మోకాళ్ల మీద బరువువేసి వీపు భాగాన్ని గోడకు అనించి.. కాసేపు ఉంచాలి.



హైనీస్/ రన్నింగ్ ఇన్ ప్లేస్ : శరీరంలోని పలు భాగాలుగా ఉపయుక్తం. మోకాళ్ల మీద శరీరాన్ని వంచి ఒక కాలు మార్చుతూ జంపింగ్ చేయాలి. మొదట్లో కాస్త కష్టంగా ఉంటుంది. అభ్యాసం ద్వారా ఈ ప్రక్రియ సులువు అవుతుంది.



పుష్ అప్ రోటేషన్ : శరీరంలోని పైభాగానికి వ్యాయామం ఇది. పుష్‌అప్స్‌తో చేతులు, భుజాలకు వ్యాయామం అవుతుంది. రోటేషన్‌లో ఛాతీ, పొట్ట కింది భాగానికి ఉపయోగకరంగా ఉంటుంది.



లుంగ్ : ఒక కాలిని ముందుకు పెట్టి మోకాలి మీద వంగుతూ శరీర భాగాన్ని ఆ కాలిమీదే ఉంచాలి. ఇలా ఒక కాలు తర్వాత మరోకాలు మార్చుకుంటూ చేయాలి. కాళ్ల కండరాలు.. పిక్కలు.. పాదాలకు మంచి వ్యాయామం ఇది.



సైడ్ ప్లాంక్ : రెండు పాదాలను ఒక దానిపై ఒకటిగా పెట్టాలి. పక్కకు తిరిగి చేతులను భూమిపై ఉంచాలి. అంటే చేతుల మీద శరీరాన్ని అనించాలన్న మాట. శరీరం మొత్తానికి ఈ వ్యాయామంతో లాభం చేకూరుతుంది.



II. స్క్వాట్ : పొట్టకింది భాగాన్ని ఇది వ్యాయామం. కాళ్లు కొద్దిగా ఎడంగా ఉంచి.. రెండు చేతులు జోడించాలి. నడుం భాగాన్ని కిందకు పైకి కదల్చాలి. మోకాళ్ల మీద భారం పడుతుంది. తద్వారా పొట్ట తగ్గుతుంది.



ట్రైసెప్స్ డిప్ ఆన్ ఛైర్ : పొట్ట పైభాగానికి వ్యాయామం ఇది. కుర్చీ ముందు కూర్చుని రెండు చేతులు దానిపై వాల్చాలి. చేతుల మీదే శరీరం బరువు మోపుతూ.. నడుం భాగాన్ని కిందకు పైకి కదల్చాలి. చేతులు దృఢంగా మారుతాయి.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం



మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని సెప్టెంబరు 17లోగా ముఖ్యమంత్రి స్పందించని పక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధిక వడ్డీల ఆశచూపి ప్రజల నుంచి రూ. వేల కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేశారని బినామీ సంస్థలు సృష్టించి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. ఈ కుంభకోణంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులున్నారని ఆరోపించారు. మొత్తం 32లక్షల డిపాజిట్‌దారులకు రూ.7,600 కోట్లు చెల్లించాల్సి ఉండగా మన రాష్ట్రంలో 19.5లక్షల మంది బాధితులకు రూ.3,965 కోట్లు చెల్లించాలన్నారు. కేవలం రూ.20వేల లోపు డిపాజిట్లు చేసిన వారు 13లక్షల మంది నిరుపేదలు ఉన్నారని గుర్తు చేశారు. వీరంతా రెండున్నరేళ్లుగా న్యాయం చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సంస్థల వ్యవస్థాపకుల్లో కీలక వ్యక్తిని ఇప్పటికి అరెస్టు చేయకపోవడం ప్రభుత్వం వైఫల్యమేనన్నారు. సంస్థకు చెందిన సుమారు రూ.700కోట్ల చెక్కులు బౌన్స్ అయినా చర్యలు లేవన్నారు. అగ్రిగోల్డ్ బోర్డు తిప్పేయడంతో ఇప్పటివరకు 145 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం బాధితులందరికీ రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తామని పేర్కొన్నారు. డిపాజిట్‌దారులందరికీ న్యాయం చేస్తామని ఈ ఏడాది మార్చిలో జరిగిన శాసనసభ సమావేశాల్లో అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి ఇప్పటికి న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. సెప్టెంబరు 17వ తేదీ యాత్ర ముగింపు సందర్భంగా అనంతపురంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటిలోగా ప్రభుత్వం స్పందించకపోతే బాధితులతో జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐజేయూ జాతీయ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు, యూనియన్ నాయకులు కె.జయరాజ్, ముత్యాల ప్రసాద్, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జోనల్ కమిటీ ఎన్నిక



సమావేశంలో పాల్గొన్న నాయకులు

బస్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ పున్నమి ఘాట్‌లో సోమవారం ఏపీఎస్‌ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఎం. అబ్రహం తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఈ శాస్త్రి, అదనపు కార్యదర్శి ఎ. థామస్ హాజరయ్యారు. అబ్రహం మాట్లాడుతూ పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి వచ్చిన సభ్యుల ఆమోదం మేరకు జోనల్ అధ్యక్షుడిగా ఎస్. శ్యామ్, కార్యదర్శిగా జి. ఎన్. భూషణం, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా వి. శ్రీనివాస రావు, కోశాధికారిగా డి. ఎన్.వి. మల్లేశ్వరరావునాయక్, మరో 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు తమ జోన్‌లో ఉన్న సమస్యలను రాష్ట్ర కమిటీ ముందు ఉంచితే విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరిస్తామని తెలిపారు. కేఈ శాస్త్రి మాట్లాడుతూ ఈ సంఘానికి ఆర్టీసీ గుర్తింపు ఉందని, ప్రతి సమస్యను గుర్తింపు సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రావు, కార్యదర్శి జె.ఎస్. కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి సైమన్, నరసరావుపేట గుంటూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో విజయం కోసం కృషి చేయాలి

5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

నగర మేయరు కోనేరు శ్రీధర్



గౌరవ వందనం స్వీకరిస్తున్న విజయవాడ మేయర్ శ్రీధర్, చిత్రంలో కమిషనర్ నివాస్



మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడా స్ఫూర్తితో విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర మేయరు కోనేరు శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ (స్త్రీ, పురుషుల) సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ భరతావని నుంచి విచ్చేసిన పలువురు క్రీడాకారులు, క్రీడాధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటల్లో ఓడినా నిరాశపడకుండా విజయం వైపు పయనించాలన్నారు. విజయవాడ నగరానికి క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ వంటి పలు జాతీయ పోటీలు నిర్వహించారన్నారు. ఆర్చరీలో నగరానికి చెందిన స్వర్గీయ చెరుకూరి లెనిన్, వెన్నం జ్యోతిసురేఖ, చదరంగంలో అర్జున, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి రాణించి నగరానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. వీఎంసీ ఆధ్వర్యంలో 28 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆయా పోటీల్లో పాల్గొనేందుకు అయ్యే ఖర్చులను నగర పాలక సంస్థ భరిస్తుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ఇదే స్టేడియంలో అంతర్జాతీయ షట్లర్ ప్రకాష్ పడుకొనే ఆడారన్నారు. నగరానికి చెందిన వెన్నం జ్యోతిసు రేఖ విలువిద్యలో అర్జున అవార్డుకు ఎంపికవడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఫుట్‌బాల్, వాలీబాల్, జిమ్నాస్టిక్ క్రీడలతో మిళితమై ఉన్నదే సెపక్ తక్రా అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ సెపక్ తక్రా సమాఖ్య అధ్యక్షుడు ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ తక్కువ స్థలంలో ఆడే ఆటని, రాష్ట్రంలో పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వహించామన్నారు. క్రీడా కోటాలో ఈ క్రీడను కూడా ప్రవేశపెట్టే విధంగా సహకరించాలన్నారు. మరో అతిథి శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ మాట్లాడుతూ పలు జాతీయ పోటీలకు నగరం వేదికగా మారిందన్నారు. ఇటీవల జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయన్నారు. 5వ దక్షిణ భారత సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ నిర్వహణకు శాప్ రూ. 4లక్షలు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఛైర్మన్ బొండా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ క్రీడను నగరంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం నగర మేయరు ఛాంపియన్‌షిప్‌ను లాంఛనంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ముందుగా రంగురంగుల జెండాలు చేతబట్టి సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు అగ్రభాగాన నడవగా.. పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ అతిథులకు గౌరవ వందనం చేశారు. అనంతరం చిల్డ్రన్స్ మాంటిస్సోరి హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు 'స్వాగతం.. స్వాగతం.. సుస్వాగతం..'అంటూ స్వాగత నృత్యం అతిథులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో జాతీయ సెపక్ తక్రా సమాఖ్య కార్యదర్శి యోగిందర్ సింగ్ దహియా, సౌత్ జోన్ కన్వీనర్ డి.బాలమురుగన్, రాష్ట్ర క్రీడాధికారి, యోగా సమన్వయకర్త పి.రవీంద్రనాథ్, రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా సంఘం అధ్యక్షుడు పువ్వాడ బాలమురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.ఓబుల్‌రెడ్డి, ఛాంపియన్‌షిప్ కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి రమేష్, డీఎస్‌డీవో బి.శ్రీనివాసరావు, స్థానిక 17వ డివిజన్ కార్పొరేటర్ సీహెచ్‌సుజాత, తదితరులు పాల్గొన్నారు.



తమిళనాడు, గోవా జట్ల హోరాహోరీ



పోటీలో తలపడుతున్న కేరళ క్రీడాకారిణి



విద్యార్థినుల నృత్యం

సరకులు నాణ్యంగా లేకపోతే వెనక్కి పంపండి

సీడీపీవోలకు మంత్రి పరిటాల సునీత ఆదేశం



ప్రీస్కూలులో చిన్నారులతో మంత్రి సునీత

మంగళగిరి, న్యూస్‌టుడే: నాణ్యమైన విద్య అందించటానికే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీమోడల్ స్కూల్సుగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పరిటాల సునీత చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని బ్యాంకుకాలనీలోని అంగన్‌వాడీ ప్రీమోడల్ స్కూలును సోమవారం ఆమె పరిశీలించారు. చిన్నారులకు కల్పించిన వసతులు పరిశీలించిన ఆమె కేంద్రం నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు మేలు చేయటానికి నిర్ధేశించిన అన్నఅమృతహస్తం పథకం సక్రమంగా అమలు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నఅమృత హస్తం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యం, గుడ్లు, కంది పప్పు, పాలు నాణ్యత లేకపోతే వాటిని వెనక్కి పంపాలని సీడీపీవోలను ఆదేశించామని అన్నారు. నాణ్యత లేని సరకులు తీసుకుంటే సీడీపీవోలపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల సీడీపీవోలు రాజీ ధోరణితో ఉంటున్నారని వారిని మందలించి దారిలో పెట్టామని తెలిపారు. అంగన్‌వాడీ ప్రీస్కూలులో చిన్నారులతో ఆమె కొద్ది సేపు గడిపారు. గుడ్లు, ఇతర సరకుల నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు కూర్చోటానికి కావాల్సిన కుర్చీలు సమకూర్చటానికి దాతల సహకారాన్ని ఆమె కోరారు. ఇందుకోసం సర్పంచులు, పురపాలకసంఘ అధ్యక్షులు సహకారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘ అధ్యక్షుడు గంజి చిరంజీవి, కమిషనర్ నాగేశ్వరరావు, పీడీ సుఖజీవనరావు, సీడీపీవో భారతి, డీఈ పంచుమర్తి ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రయోజనాలున్నా పాటిస్తున్న వారు తక్కువే..

విద్యుత్తు బిల్లుల 'ఆన్‌లైన్' చెల్లింపులు 10 శాతానికి లోపే..

గుంటూరు కంటే కృష్ణా కొంత నయం...

ప్రయోజనాల ప్రచారానికి అధికారుల కసరత్తు





తెనాలి టౌన్, న్యూస్‌టుడే

విద్యుత్తు బిల్లులను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలంటూ అధికారులు చేస్తున్న ప్రచారం ప్రజలకు పూర్తి స్థాయిలో చేరటం లేదు. మీ-సేవ కేంద్రాల ద్వారా చెల్లిస్తే సేవా రుసుము ఉంటుంది, కాని ఆన్‌లైన్ చెల్లింపులకు అదనపు భారం ఉండదు. అంతేకాక చెల్లింపుల కోసం కార్యాలయాలకు వెళ్లి పొడవాటి క్యూలైన్లలో నిలవాల్సిన పని లేదు. నిర్ణీత సమయం కూడా లేదు. 24 గంటలలో ఏ సమయంలోనైనా ఇంటి దగ్గరి నుంచే చెల్లించుకోవచ్చు. బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు విద్యుత్తు శాఖ వెబ్‌లోకి వెళ్లి, సర్వీస్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేసి ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే చాలు, మరుసటి క్షణం నుంచి తమ ఖాతా నుంచి బిల్లు మొత్తాన్ని చెల్లించుకోవచ్చు. ఈ విధానాన్ని పాటించి, వెబ్‌లో తమ సర్వీసు నమోదు చేసుకోవటం ద్వారా ప్రతి నెలా బిల్లు మొత్తం ఎంత? చివరి తేదీ ఏదీ? మొదలైన సమాచారం అంతా నేరుగా వారి ఫోన్‌కు సంక్షిప్త సమాచారం ద్వారా చేరుతుంది. ఇదంతా కూడా పూర్తి ఉచితమే. అయితే ప్రయోజనాలు మిక్కిలిగా ఉన్నా మన ప్రాంతంలో ప్రజలు ఇంకా ఈ విధానం వైపు ఆకర్షితులు కావటం లేదు. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో మొత్తం విద్యుత్తు కనెక్షన్లు సుమారుగా 11.5 లక్షలు. వాటిల్లోంచి ఇప్పటి వరకు గత నెల బిల్లు చెల్లించిన వారు 7.26 లక్షల మంది. అయితే వీరిలో కేవలం 60 వేల మంది మాత్రమే ఆన్‌లైన్ ద్వారా బిల్లులు చెల్లించారు. అంటే మొత్తం సుమారు 8 శాతం మంది మాత్రమే ఈ విధానాన్ని పాటించారు. మిగిలిన వారు నగదు లావాదేవీలే చేశారు. అదే విధంగా కృష్ణా జిల్లాలో చూసుకుంటే మొత్తం విద్యుత్తు కనెక్షన్లు సుమారుగా 12 లక్షలు, అయితే వాటిల్లో ఇప్పటి వరకు గత నెల విద్యుత్తు బిల్లు చెల్లించిన వారు 8.80 లక్షల మంది. వీరిలో 89 వేల మంది మాత్రమే ఆన్‌లైన్ ద్వారా బిల్లు కట్టారు. మిగిలిన వారు పాత పద్ధతే పాటిస్తున్నారు.. ఈ జిల్లాలో ఆన్‌లైన్ చెల్లింపులు పదిశాతం. ఇదే పరిస్థితి ప్రతి నెలా కూడా కనిపిస్తూ ఉండటం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు నగదు లావాదేవీలు తగ్గించాలని కృతనిశ్చయంతో ఉండటంతో విద్యుత్తు అధికారులు ఆన్‌లైన్ బిల్లుల చెల్లింపులపై విస్తృత ప్రచారానికి సమాయత్తం అవుతున్నారు. ప్రతి దుకాణం, ఇంటికి సమాచారం చేరేలా ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. సెప్టెంబర్ తొలి వారం నుంచి ఈ ప్రచార కార్యక్రమాలు మొదలు కానున్నాయి.

తెలుగు పదం... వెలుగు పథం

'సుందర తెనుంగు' అని పొరుగువాళ్ల చేత, 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని అంతర్జాతీయ వేదికలపైనా ప్రశంసలు అందుకున్నది మన తెలుగు భాష. 'దేశభాషలందు తెలుగులెస్స' అని పదిభాషలు తెలిసిన కృష్ణదేవరాయల చేత అగ్రతాంబూలం అందుకున్న భాష కూడా మనదే. కానీ అదేం విచిత్రమో... కారణమేదైనా కానీ, కాలప్రవాహంలో తెలుగు వైభవానికి కొంత మసక ఏర్పడింది. ఈ మబ్బుల్ని తొలగించి, తెలుగు భాషా వైభవాన్ని నిత్యనూతనం చేయాల్సిన బాధ్యత నేటితరంపైనే ఉంది.

*****

రక్తసంబంధం లేకపోయినా, మనది.. మనవాడు అనే భావన కల్పించేది మాతృభాష. ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్నప్పటికీ మన మాతృభాషలోనే ఆత్మీయత కనిపిస్తుంది. అందుకే మన భాషలో కొత్త ప్రయోగాలు చేస్తాం... అద్భుతాలు వెతుక్కుని ఆనందిస్తాం. పొత్తిళ్లలోని పాపని తల్లి ఎంత జాగ్రత్తగా పట్టుకుంటుందో మన భాషను మనం పొదివి పట్టుకుంటాం. అయితే, ఇటీవలి కాలంలో అత్యంత సహజమైన ఈ ప్రక్రియ తెలుగు భాషా వ్యవహర్తల్లో కను(విన)మరుగవుతోంది. ముఖ్యంగా నవతరంలో, పిల్లల్లో తెలుగుభాష పట్ల ఆత్మీయత కరవవుతోంది. నాకు తెలుగులో మాట్లాడటం రాదని చెప్పుకోవటం హోదాకు చిహ్నంగా మారింది.

\- న్యూస్‌టుడే, విజయవాడ సాంస్కృతికం, సత్తెనపల్లి

అమ్మానాన్న అన్న పిలుపులను దూరం చేసుకుంటున్నాం. మమ్మీడాడీ పిలుపులో ఆంగ్లానుభూతి వెతుక్కుంటున్నాం. తెలుగు పలుకు వద్దని, ఆంగ్లమే ముద్దని పాలుగారే బుజ్జాయిని గద్దిస్తున్నాం. ఆంగ్ల బడిలో తెలుగు పదం తప్పుగా దొర్లితే జరిమానా విధిస్తే సంబరపడిపోతున్నాం. పరభాషను నేర్చుకుందాం అమ్మభాషను గుండెల్లో పెట్టుకుందామన్న భాషాప్రేమికుల నినాదాలను పెడచెవిన పెడుతున్నాం. అమ్మ భాషలో పట్టు సాధిస్తే పరభాషలోనూ రాణించవచ్చని, తెలుగు పదమే వెలుగు పథమని ఇకనైనా గుర్తిద్దాం. తెలుగు గడ్డపై వెలుగులు పంచిన అమ్మ భాష నిరాదరణకు అడ్డుకట్ట వేద్దాం. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నేడు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో తెలుగు వెలుగుకు కృషి చేసిన ప్రముఖుల విశేషాలు, భాషాప్రేమికుల సూచనలతో 'న్యూస్‌టుడే' ప్రతేక కథనం.

అమ్మభాషను ఆదరిద్దాం...

భావితరానికి అందిద్దాం...



మార్కులపై మమకారం... ఇంటర్‌లో 70 శాతం అమ్మభాషకు దూరం...

విద్యార్థి ఎదుగుదలలో పదో తరగతి ప్రథమ మెట్టు అయితే ఇంటర్మీడియట్ నిచ్చెనలా ఉపయోగపడుతుంది. ఇంటర్మీడియట్ చదువు ప్రతి విద్యార్థి దశ.. దిశను నిర్దేశిస్తుంది. అయితే మార్కుల మోజులో చాలా మంది విద్యార్థులు అమ్మభాషకు దూరమవుతున్నారు. కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు ఈ విషయంలో పిల్లల ఇష్టాల్ని కూడా పట్టించుకోకుండా ద్వితీయ భాషగా తెలుగుకు బదులు సంస్కృతాన్ని ఎంపిక చేసుకునేలా చేస్తున్నారు. డిగ్రీ వరకు మూడేళ్ల పాటు సంస్కృతం చదివినా ఒక్క పదం అర్థం చెప్పమన్నా చెప్పలేని దైన్యం. ఇంటర్‌లో తెలుగు ఒక పాఠ్యాంశంగా ఉంటే అక్కడి నుంచే అసలైన మాతృభాషా బోధన సాగుతుంది. డిగ్రీ, పీజీ చదువులను తెలుగు ప్రధాన పాఠ్యాంశంగా చేసుకుని చదివేందుకు కూడా వీలుంటుంది. నవ్యనగరిలో ఏటా ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించిన వివిధ కోర్సుల్లో 90వేల మంది చేరితే వారిలో 70 శాతం మంది సంస్కృతాన్ని రెండో భాషా పాఠ్యాంశంగా తీసుకుంటున్నారు. మార్కుల మోజు వదిలి మాతృభాషలో చదివేలా విద్యార్థుల్ని ప్రోత్సహిస్తే ఉన్నత చదువుల్లో మరింత వెలుగు లీనే అవకాశముంది.

కెనడా ఆదర్శం



దేశం ఏర్పడి 150 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఇటీవలే కెనడా ప్రభుత్వం 'కెనడా 150' పేరుతో స్థానిక భాషకు సంబంధించి ఒక ఖతి (ఫాంట్)ని విడుదల చేసింది. అన్ని ప్రభుత్వ కార్యకలాపాలతో పాటు ప్రజలందరూ అన్నివిధాలుగా, అన్ని సంగణకాల్లో ఉచితంగా, స్వేచ్ఛగా ఉపయోగించుకునేందుకు అక్కడి ప్రభుత్వం వీలు కల్పించింది. దీంతో ఇప్పటిదాకా ఏ ఖతి వాడాలన్న విషయంలో ఉన్న సందిగ్ధతకు తెరపడింది. దీంతోపాటు ప్రజలందరూ తమ భాషను అచ్చులోకి తీసుకువచ్చేందుకు మేలైన సౌకర్యం ఏర్పడింది.


ఇదీ యువతరం అవగాహన...

మనందరి భాష.. అమ్మ భాష.. తెలుగుపై ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉన్న అవగాహనను తెలుసుకునేందుకు 'న్యూస్‌టుడే' బృందం ఆది, సోమవారాల్లో నవ్యనగరి పరిధిలోని 600 మందిని పలకరించింది. భాషపై విద్యార్థులకు ఉన్న పట్టును తెలుసుకునేందుకు నాలుగు చిన్న పాటి ప్రశ్నలు సంధించగా చాలా మంది సరైన సమాధానాలు చెప్పలేకపోయారు. భాషా ప్రేమికులుగా మన విద్యార్థులు మారాల్సిన అవసరముందనే విషయాన్ని సర్వే వెల్లడించింది.

1. తెలుగు భాషా దినోత్సవం ఎందుకు నిర్వహించుకుంటాం..? ప్రాధాన్యం ఏమిటి..?
   అ) తెలుసు : 221 ఆ) తెలియదు: 379 (జవాబు : గిడుగు రామ్మూర్తి జయంతి)
2. తెలుగు వర్ణమాలలోని మొత్తం అక్షరాల సంఖ్య..?
   అ) తెలుసు : 62 ఆ) తెలియదు : 538 (జవాబు : 56)
3. రైలు పదానికి తెలుగు అర్థం ఏమిటి..?
   అ) : తెలుసు: 297 ఆ) తెలియదు : 303 (జవాబు: ధూమశకటం)
4. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని అన్నది ఎవరు..?
   అ) : తెలుసు: 213 ఆ) తెలియదు : 387 (జవాబు: శ్రీకృష్ణదేవరాయలు)

కీర్తి శిఖరం గిడుగు

పట్టుదలకే ప్రాణం
కార్యదీక్షకే రూపం
ఆత్మవిశ్వాసంలో అగ్రతాంబూలం
గిడుగు రామమూర్తియే
అన్నదెంతో అక్షర సత్యం
అందుకే 'భాషాశాస్త్రవేత్తగా' భాసిల్లారు
పరిశోధక, గ్రంథకర్తగా పట్టు సాధించారు
భాషా సామ్రాజ్యానికి 'సామ్రాట్టుగా' అలరి
పట్టుదలలో 'గట్టిపిడుగుగా' మారారు
సాహిత్య భాషగా వ్యవహారిక
భాషా తగునని సత్యాచరణతో
బహుచక్కగా నిరూపించారు
మహాకవి గురజాడ సైతమూ
ఆ మహోద్యమానికి లెస్సగా
చేయి కలిపారు
ఓ అసమాన ప్రజ్ఞాశాలీ!
నీమనో నిశ్చయానికి ఆకొండ
కోనలే కొండంత సాక్ష్యం
అందుకే 'తెలుగు భాష'
ఉన్నంత కాలం
తరుగదయ్యా నీ కీర్తి శిఖరం



\- గడేపల్లి మల్లికార్జునుడు, తెలుగు భాషా పండితులు

మన తెలుగుభాషను కాపాడుకోవటానికి కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, సుప్రసిద్ధ భాషోద్యమకార్యకర్త డాక్టర్ జి.వి.పూర్ణచంద్ చేసిన సూచనలు...



- మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా తెలుగు భాష వాడుకలో మార్పులు తీసుకురావాలి.
- పాలనాభాషగా తెలుగు అమలులో ఎదురయ్యే సమస్యల్ని తొలగించటానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.
- తెలుగు మాధ్యమ విద్యాలయాల పరిరక్షణకు, పరిపుష్టికి చర్యలు తీసుకోవాలి.
- మాండలికాలతో సహా సర్వసమగ్రంగా ఉండే తెలుగు నిఘంటువు తయారుచేయాలి.
- తెలుగు బోధన విధానాల్లో నూతనత్వానికి చోటివ్వాలి. బలవంతంగా చెప్పటం కన్నా తెలుగులోని మాధుర్యాన్ని, ప్రయోజనాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలి. ఆ తర్వాత వారే స్వయం ప్రేరణతో తెలుగు నేర్చుకుంటారు.
- యంత్రానువాద ప్రక్రియలో ఎదురయ్యే సమస్యల్ని పరిష్కరించేందుకు తెలుగుభాష తెలిసిన సాంకేతిక నిపుణులతో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.
- సాంకేతికంగా తెలుగు లిపిని నవీకరణ చేయాలి.
- శాసనాలతో సహా ఇతర ప్రాచీన సాహిత్య ఆధారాలను నేటి భాషారూపానికి తగినట్లు మార్పు చేయాలి.
- ప్రసార మాధ్యమాల్లో, వాణిజ్య ప్రకటనల విషయంలో తెలుగు భాషా వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇందుకు స్వీయ నియంత్రణ పాటించాలి.

ప్రభుత్వం తక్షణం స్పందించాలి



మన ప్రభుత్వం తెలుగు భాష పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యత చాలా తక్కువ. డిగ్రీ స్థాయిలో తెలుగుభాష పూర్తిగా వివక్షకు గురైంది. రాష్ట్ర విభజన ఫలితంగా తెలుగు అకాడమీ మనకు దక్కలేదు. మన ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా తెలుగు అకాడెమి ఏర్పాటు వాగ్దానం స్థాయి దాటి బయటకు రావటం లేదు. మరోపక్క పాఠశాల స్థాయిలోనూ ఇంగ్లిషు మాధ్యమం విశ్వరూపం దాలుస్తోంది. వీటన్నిటికీ అడ్డుకట్ట వేసి, తెలుగు రాష్ట్రంలో తెలుగు వెలుగులు సజీవంగా ఉండటానికి ప్రభుత్వం తక్షణం స్పందించాలి. అన్ని అధికారిక కార్యకలాపాల్లోనూ తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలి. డిగ్రీ వరకు తెలుగును తప్పనిసరి అంశంగా చదవాలనే చట్టం తీసుకురావాలి.

\-డాక్టర్ గుమ్మా సాంబశివరావు, సాహితీవేత్త, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీత

ఇంటింటా ఉద్యమం జరగాలి



తెలుగు భాషా పరిరక్షణ అనేది ఏ కొందరు వ్యక్తులు లేదా సంస్థల బాధ్యత మాత్రమే కాదు. తెలుగు పౌరుడిగా పుట్టిన ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అది. ప్రతి తెలుగు పౌరుడు తనకు తానుగా భాషా పరిరక్షణ మహోద్యమంలో భాగం తీసుకోవాలి. ఇంటింటా భాషా పరిరక్షణ మహోద్యమం ప్రారంభం కావాలి. భాష కేవలం సమాచార ప్రసారం కోసం మాత్రమే కాదు. అది మనలో విజ్ఞానాన్ని, వివేకాన్ని పెంచుతుంది. సంస్కృతి, సంప్రదాయాలకు పునాదిగా నిలుస్తుంది. అంతిమంగా తెలుగు పౌరులుగా మన ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పి, మనకొక గుర్తింపు తెచ్చేది మన భాష మాత్రమే.

\-'ఆచార్య' మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి, విశ్రాంత అధ్యాపకులు, ప్రసిద్ధ సాహితీవేత్త


అరచేతిలో తెలుగు యాప్స్



రోజురోజుకీ కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మన తెలుగు భాషా పరిరక్షణకు సాధనంగా మార్చుకునే ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే అంతర్జాలంలో తెలుగు వినియోగం పెరిగింది. ఇందుకు అదనంగా చరవాణుల్లోనూ తెలుగును వినియోగించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. పలురకాలైన యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిని నిక్షిప్తం చేసుకుంటు ఏ ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్, ఐఫోన్, ట్యాబ్లెట్లలోనైనా తెలుగు కీబోర్డును ఎంతో తేలికగా వినియోగించుకోవచ్చు. వీటన్నిటిని గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గూగుల్ ప్లేస్టోర్‌తో పాటు htttp://teluguvijayam.org నుంచి 'తెలుగుమాట' యాప్‌ను దిగుమతి చేసుకోవచ్చు. సూచనలకు అనుగుణంగా యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే... ఇక తెలుగు పదాల వరదే. అవసరమైనప్పుడు ఇంగ్లిషు పదాలు టైప్ చేసుకునే అవకాశం కూడా ఇందులో ఉంది. ఇంకా, 'లిపికార్ తెలుగు కీబోర్డ్', 'పాణిని కీపాడ్ తెలుగు', 'ఎనీసాఫ్ట్ కీబోర్డ్', 'స్వరచక్ర', 'గూగుల్ ఇండిక్ కీబోర్డ్', 'ఈజీ తెలుగు కీబోర్డ్' వంటి యాప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. వీటిని మన చరవాణిలో పొందుపర్చుకోవటం ద్వారా చరవాణుల్లో తేలికగా తెలుగును వినియోగించుకోవచ్చు.

తెలుగు ఖతులు (ఫాంట్స్) పూర్తిగా ఉచితం

సంగణకాల్లో (కంప్యూటర్) ఇటీవల తెలుగు వినియోగం గణనీయంగా పెరిగింది. భాషోద్యమాలు సాధించిన విజయాల్లో ఇది కూడా ఒకటి. అయితే ఇప్పటికీ తెలుగులో ఏకరూప (యూనికోడ్) ఖతుల లభ్యత అరకొరగానే ఉంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకుని, సిలికానాంధ్ర సహాయంతో తెలుగులో ఏకరూప ఖతులను తయారు చేసి, అందరూ ఉచితంగా ఉపయోగించుకునేలా అంతర్జాలంలో అందుబాటులోకి తీసుకొచ్చింది. రామభద్ర, పొన్నాల, తిక్కన, పోతన, గిడుగు, గురజాడ, సురవరం, ఎన్టీఆర్, మండలి, నాట్స్, శ్రీకృష్ణదేవరాయ, పెద్దన, తిమ్మన, తెనాలి రామకృష్ణ, సూరన్న, మల్లన్న, రామరాజ, ధూర్జటి... ఇవన్నీ తెలుగు ఏకరూప ఖతులు. http://fonts.siliconandhra.org లంకె ద్వారా ఈ ఖతుల్ని ఉచితంగా దిగుమతి చేసుకుని, సంగణకంలో నిక్షిప్తం చేసుకోవచ్చు.



మాతృభాషకు జీవం పోస్తున్న హెరిటేజ్ పాఠశాల



అమెరికాలోని ఉడ్‌బర్న్ భిన్నజాతుల కలయిక. అక్కడి పాఠశాలల్లో చేరే వివిధ దేశాల పిల్లలకు ఇంగ్లిషు నేర్పించటం పెద్ద సమస్యగా మారింది. దీంతో ఆయా ప్రజల మాతృభాషల్లోనే ఇంగ్లిషును బోధించే వినూత్న పద్ధతికి అక్కడి విద్యాశాఖాధికారులు శ్రీకారం చుట్టారు. ఇందుకు ప్రతిరూపమే హెరిటేజ్ ప్రాథమిక పాఠశాల. ఈ పాఠశాలలో స్పెయిన్, రష్యన్ తదితర భాషల్లోనే ప్రాథమిక విద్య జరుగుతుంది. ఆ భాషల ఆధారంతోనే ఇంగ్లిషు నేర్పిస్తారు. ఇందుకోసం తల్లిదండ్రులు కూడా సహకరించి ప్రత్యేక పాఠ్య పుస్తకాలు, దృశ్యశ్రవణ బోధనోపకరణాలు తయారు చేశారు. ఫలితంగా హెరిటేజ్ విద్యార్థులు ఇప్పుడు మొత్తం దేశంలోనే ఉన్నతస్థానంలో ఉన్నారు. ఇదంతా మాతృభాషలో విద్యాభ్యాసం వల్ల వచ్చిందని అక్కడి వారు చెబుతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కోణంలో ఆలోచిస్తే మన బిడ్డలు కమ్మనైన తెలుగుభాషలో విద్య నేర్చుకునే శుభతరుణం తొందరలోనే వస్తుంది.

బుల్లిపెట్టెలోనూ తెలుగువెలుగు



ఇప్పుడంతా ఎఫ్.ఎం. రేడియో యుగం. వంటింటి నుంచి విశ్వవిద్యాలయాల దాకా ఎఫ్.ఎం ఓ అంతర్భాగంగా మారింది. కుర్రకారుకి ఆత్మీయనేస్తంగా మారింది. సరిగ్గా ఈ సందర్భాన్ని అందిపుచ్చుకున్న మన తెలుగు సాంకేతిక నిపుణులు అంతర్జాలంలోనూ రేడియో... అందులోను అచ్చ తెలుగులో వినే ఏర్పాటు చేశారు. ఇందు కోసం అంతర్జాలం ఆధారంగా పనిచేసే రేడియో కేంద్రాలు ప్రారంభించారు.- 'www.teluguoneradio.com', 'htttp://samkeertana.info', www.telugukokilaradio.com', www.manasutho.com', www.voicvibes.net', 'www.maganti.org' ఇవన్నీ ముఖ్యమైన అంతర్జాల రేడియోలు. వీటిల్లో ఆపాత మధురగీతాలు, శాస్త్రీయసంగీతం, సినిమా పాటలు, జానపద గీతాలు... ఒకటేమిటి... తెలుగు ప్రపంచమంతా చెవుల్లో రింగుమంటుంది. అయితే, అంతర్జాలగూళ్లలో మాత్రమే ఇవి దొరుకుతాయి, కాబట్టి కంప్యూటర్ తప్పనిసరి అనుకోవాల్సిన పనిలేదు. https://play.google.comtore/apps/details?d=com.ibyte-code.teuguradios యాప్‌ను పొందుపరుచుకుంటే ఆండ్రాయిడ్ చరవాణుల్లోనూ అంతర్జాల రేడియోను హాయిగా వినొచ్చు.

భాష మనది... బాస మనది

- రోజువారీ వ్యవహారంలో తెలుగు రాని వారితో తప్ప మిగిలిన వారందరితో పూర్తిగా తెలుగులోనే మాట్లాడుదాం.
- ఉత్తర ప్రత్యుత్తరాలతో సహా, అన్ని అధికారిక, అనధికారిక లేఖలను తెలుగులోనే రాద్దాం.
- మనం వాడుతున్న ఇంగ్లిషు పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే తెలుగు పదాలను సృష్టించుకుని, వాటిని వాడుకలోకి తీసుకొద్దాం.
- సంచారవాణి (సెల్‌ఫోన్)లో పేర్లను తెలుగులోనే నమోదు చేసుకుందాం. సంక్షిప్త సందేశాలను (ఎస్.ఎం.ఎస్) తెలుగులోనే పంపిద్దాం.
- పుట్టినరోజు, వివాహం, గృహప్రవేశం మరే శుభకార్యమైనా శుభాకాంక్షలను తెలుగులోనే పంపిద్దాం.
- మన బిడ్డలకు, భవనాలకు, దుకాణాలకు కమ్మనైన తెలుగుపేర్లు పెట్టుకుందాం.
- మన బిడ్డల చేత తెలుగులోనే దినచర్య (డ్రైరీ) రాయిద్దాం. మనమూ నేటి నుంచే ఈ పని ప్రారంభిద్దాం.
- మన పిల్లలకు ప్రాథమిక విద్యాభ్యాసం తెలుగులోనే చేయిద్దాం.
- అన్ని శుభ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రికల్ని తెలుగులోనే వేయిద్దాం.
- రోజుకు కనీసం రెండు అచ్చ తెలుగు పదాలను మన బిడ్డలకు నేర్పిద్దాం.
- తెలుగు సాహిత్య ప్రచురణలు కొనుగోలు చేద్దాం. తెలుగు రచయితల్ని ప్రోత్సహిద్దాం.
- అమ్మమ్మలు, తాతయ్యల్ని అడిగి మన తెలుగు సంప్రదాయాలు తెలుసుకుని, ఆచరణలోకి తీసుకొద్దాం. వీటిద్వారా మనకు తెలియని ఎన్నో తెలుగు పదాల్ని వినియోగంలోకి తీసుకురావటం సాధ్యమవుతుంది.
- తెలుగులో మాట్లాడటాన్ని నామోషీగా భావించటాన్ని వదిలేద్దాం. కమ్మనైన అమ్మ భాషలో మాట్లాడుకుందాం.
- అభినందనలు, పలకరింపులు, ఉపోదయపు శుభాకాంక్షలు, దూరవాణి సంభాషణలు అన్నీ తెలుగులోనే చెప్పుకొందాం.
- తెలుగు వెలుగులను మరుగునపరిచే ప్రతి చర్యనూ ఖండిద్దాం. భాషా పరిరక్షణ సైనికులుగా భాషా పరిరక్షణ మహోద్యమంలో భాగం పంచుకుందాం.

కలంతో.. కళలతో..



తమ కలంతో.. కళలతో తెలుగు భాషా వికాసానికి ఎంతోమంది నవ్యనగరిలో కృషి చేశారు. మహాకవి క్షేత్రయ్య, తిక్కన, జక్కన్న, గుడిపాటి వెంకటాచలం, గుర్రం జాషువా, త్రిపురనేని రామస్వామి, నండూరి, జాలాది, విశ్వనాథ సత్యనారాయణ, వేటూరి, కొడవటిగంటి కుటుంబరావు, రావూరి భరద్వాజ, బలిజేపల్లి లక్ష్మీకాంతం, రాయప్రోలు సుబ్బారావు, శంకరమంచి సత్యం, బుర్రకథల నాజర్, పాపినేని శివశంకర్, సుఖమంచి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, తెన్నేటి హేమలత, ముప్పాళ్ల రంగనాయకమ్మ, వాసిరెడ్డి సీతాదేవి, సముద్రాల రాఘవాచార్యులు, రామానుజాచార్యులు, చాగంటి సోమయాజులు, మధురాంతకం రాజారావు.. ఇలా ఎందరో తెలుగు భాషకు ప్రపంచ స్థాయి గుర్తింపును తెచ్చారు. మహనీయుల కథలు.. కథనాలు.. పాటలు.. విభిన్న కళలు భాషకు ఎంతో వన్నె తెచ్చాయి.

వాచకం.. అద్భుతం..




అరే ఏం వాక్చాతుర్యం.. ఆ మాటల కట్టు చూస్తే ఇట్టే పడిపోవాల్సిందే అంటాం. సినిమా కళాకారుల ప్రభావం ప్రధానంగా వాచకంతో ఉంటుంది. నవ్యనగరిలో ఎంతోమంది తమ అద్భుత వాచకంతో తెలుగు భాషా వికాసానికి కృషి చేశారు. ఇప్పటికీ కొందరు కళాకారుల నుంచి ఆ కృషి కొనసాగుతూనే ఉంది. ఎన్టీఆర్‌ను తెలుగు ప్రజల ఆరాధ్యదైవంగా చేసింది ఆయన వాచకమే. అక్కినేని నాగేశ్వరరావు, ఘట్టమనేని కృష్ణ, శోభన్‌బాబు, హరికృష్ణ, బాలకృష్ణ, మహేష్‌బాబు, చంద్రమోహన్, రాజేంద్రప్రసాద్, నూతన ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వరరావు, వేమూరి గగ్గయ్య, సావిత్రి, కాంచనమాల, శారద, షావుకారు జానకీ, మణిశర్మ, నిర్మల, సుత్తివేలు, ఏవీఎస్, బ్రహ్మానందం, జయప్రకాష్‌రెడ్డి .. వీరంతా తమ మాటల కట్టుతో అందరిని ఆకట్టుకునేవారే. ప్రత్యక్షంగా.. పరోక్షంగా భాషాభివృద్ధికి వారు విశేష కృషి చేస్తున్నారు.

కోర్టు తీర్పులు తెలుగులో..



ప్రాచీన భాషగా తెలుగుకు గుర్తింపు లభించిన తరుణంలో కొందరు న్యాయమూర్తులు మాతృభాషపై మమకారంతో ఎన్నో ఏళ్లుగా ఆంగ్ల భాషలో ఇస్తున్న తీర్పులను తెలుగులో ఇచ్చి ఆదర్శంగా నిలిచారు. గుంటూరు నాలుగో అదనపు జిల్లా కోర్టు జడ్జిగా పని చేస్తూ న్యాయమూర్తి జి.శ్రీనివాసరావు తెలుగులో తొలి తీర్పు ఇచ్చారు. తెనాలి కోర్టులో రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ న్యాయమూర్తి జి.ప్రభాకర్, సత్తెనపల్లి మొదటి అదనపు కోర్టు జడ్జిగా పనిచేస్తూ న్యాయమూర్తి ఎండీ నజీర్ ఉల్‌ఐన్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ న్యాయమూర్తి హెచ్.అమరరంగేశ్వరరావులు కోర్టు తీర్పులను తెలుగులో ఇచ్చారు. బ్రిటీషు కాలం నుంచి కోర్టు వ్యవహారాలు తెలుగులో కొనసాగుతున్నాయి. దీనికి భిన్నంగా మాతృభాషలో తీర్పులిస్తూ జడ్జిలు ఆదర్శంగా నిలుస్తున్నారు. అమ్మభాషపై తమ మమకారాన్ని చాటుతున్నారు.

చూస్తూ నేర్చుకుందాం



చదివిన దానికన్నా చూసింది బాగా గుర్తుంటుందనేది చాలామందికి తెలిసిన విషయమే. అక్షరాలుగా గుర్తుపెట్టుకోవడం చిన్న వయసులో కొంచెం కష్టమైన పనే. అందులోనూ వత్తులూ, గుణింతాలతో కూడిన తెలుగు వర్ణమాలను గుర్తుంచుకోవడం కొంచెం ఇబ్బంది కలిగించే విషయమే. కానీ అక్షరాలంటే ఏమిటో తెలియకపోయినా కంటికి అందంగా కనబడిన రేఖాచిత్రాలను గుర్తుపెట్టుకోవడం, వాటిని అనుకరించాలని ప్రయత్నించడం మూడు నాలుగేళ్ల వయసులో పిల్లలు చేసేపనే. అక్షరాలను అందంగా పిల్లల కంటికి కనబడేలా అలంకరిస్తే వారిని అవి ఆకర్షిస్తాయనీ, మదిలో ముద్రించుకుపోతాయని భావించారు ఒక మిత్ర బృందం. ఈ సూత్రం ఆధారంగా పిల్లలకు తెలుగు మీద మక్కువ కలిగించాలని పూనుకున్నారు విజయవాడకు చెందిన రంజిత్, కిరణ్, వెంకట్. స్వయంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా, ప్రవాసాంధ్రులుగా ఉన్న వీరు వారి పిల్లలకు మాతృభాష మీద మక్కువ పెంచడంలో ఉన్న కష్టనష్టాలను చర్చిస్తుండగా ఈ ఆలోచన వచ్చింది. కూల్‌ఫాబెట్స్(తెలుగులో ఆకర్షణీయమైన అక్షరమాల అనాలి) పేరుతో ఒక సంస్థ స్థాపించారు. పిల్లలు పాలుతాగే మగ్గులు, వారు ధరించే దుస్తులు, వారి గదుల్లో తగిలించే గోడపత్రికలు ఇలా అనేక రకాల వస్తువులపై అందంగా అక్షరాలను ముద్రింపజేశారు. వారి సన్నిహితులు, స్నేహితులు ప్రవాసాంధ్రుల నుంచీ, రాష్ట్రం బయట ఉంటున్న తెలుగు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల నుంచీ మంచి స్పందన వచ్చిందని రంజిత్ తెలిపారు.

– న్యూస్‌టుడే, హనుమాన్ జంక్షన్

అమ్మభాష హిందీ... తెలుగుభాషకు కృషి...



బి.ఎం.పి.సింగ్

మాతృభాష హిందీ అయినా తెలుగు భాష కోసం నగరానికి చెందిన బి.ఎం.పి.సింగ్ విశేష కృషి చేశారు. రాజస్థాన్ నుంచి వచ్చి విజయవాడ నగరంలో స్థిరపడిన ఆయన చిన్ననాటి నుంచే తెలుగుపై మక్కువతో భాషపై పట్టు సాధించారు. రైల్వే పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ తెలుగు భాషాభివృద్ధి కోసం విశేషంగా పాటుపడ్డారు. విద్యార్థులకు కూడా తెలుగు తియ్యదనాన్ని వివరించి మాతృభాష తెలుగు భాషపై మక్కువ పెంచారు. తెలుగు భాషపై పట్టుపెంచుకొని పలు రచనలు చేశారు. ఆయన రచనలకుగాను భారత రాష్ట్రపతి ప్రసంశా పత్రంతో పాటు వివిధ సంస్థల నుంచి పురస్కారాలు సైతం అందుకున్నారు. కనుమరుగవుతున్న తెలుగును పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని సింగ్ అన్నారు. ప్రభుత్వం కూడా తెలుగు భాషాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేట్టాలన్నారు.

– గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

READYMADE & TEXTILES



AUTOMOTIVE

VEHICLES FOR SALE

కుశలవ ఫైనాన్స్ నందు AP16DA0477 (2015) XUV 500 కారు, 2016 Hero, TVS, Honda ద్విచక్రవాహనంలు అమ్మకమునకు కలవు. ✆ 98856 61177, 99637 33456.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥పై॥, ✆ 97054 98444.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 98483 43452.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ పై॥ ✆ 95818 45120.

ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు కోవే అను సంస్థ నందు EDP శిక్షణ Sep 6-16 వరకు ఆసక్తి కలిగిన వారు కోవే కార్యాలయంలో పేరు నమోదు చేయించుకోగలరు. ✆ 2485649, 94941 53949.

BUILDING & CONSTRUCTION

ARCHITECT & ENGINEERS

ఆన్‌లైన్‌లో బిల్డింగ్ ప్లాన్లు కార్పొరేషన్/ CRDA పరిధిలో అప్రూవల్ చేయించబడును. వాస్తు, Ln.N. సుధాకర్, Govt, ఆథరైజ్డ్ పర్సన్. ✆ 93973 41745.

EDUCATION

ప్రభాస్ కాలేజ్ VJA: Distance లో BA, B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV. ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్. Dec-2017 ✆ 2532525, 94418 02525.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

HOME TUITIONS

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

MARRIAGE SERVICES

FUNCTION HALLS

సాయిబాలాజీ కళ్యాణవేదిక MG రోడ్, పోరంకి. బర్త్‌డే, పంచెలు, ఓణీలు, ఎంగేజ్‌మెంట్ మొదలగు ఫంక్షన్స్‌కు 200 మందికి బఫెట్ మీల్స్‌తో ప్యాకేజీ 99,999/-లు (పగలు మాత్రమే) ✆ 92464 72573.

PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్‌హోమ్ వృద్ధులకు, మంచాన ఉన్నవార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

PAYING GUEST ACCOMN.

GUEST HOUSE

విజయవాడ జయప్రకాష్ నగర్‌లో 2 BHK మరియు కారిడార్‌తో 4 A/Cలు, డైనింగ్, 2 సోఫాసెట్స్, 3 బెడ్స్, గీజర్, TVతో నెలవారీగా గెస్ట్‌హౌస్‌కు అద్దెకు. ✆ 93477 77447.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

S.Ft. 2,800/-లకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (VJA), IT పార్కు వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2&3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. 94401 20033, 73372 43565.

2 BHK Under Construction Flats and Commercial Space in Currencynagar are for Sale ✆ 91004 42647, 43.

2BHK Budjet Flats in Ramavarappadu & Nidamanuru for Sale. Loan Facility available. ✆ 91004 42651, 91004 42642.

VJA సింగ్‌నగర్ బ్రిడ్జివద్ద గృ॥ప్ర॥ సిద్ధమైన 2BR క్వాలిటి ఫ్లాట్స్ 38L, KLU దగ్గర ఫుల్లీ ఫర్నిష్డ్ S.Ft. 3500/-, మురళీ నగర్ W/F, 2 BR 34L, కామినేని వద్ద 2,3 BR 42L & 58L. ✆ 95427 56666.

PLOT FOR SALE

అమరావతి, కంచికచర్ల బైపాస్‌కి దగ్గర్లో W/N 622 చ॥గ॥, 431 చ॥గ॥ & W/F 202 చ॥గ॥ అమ్మబడును. ✆ 89777 11119.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

LEASE / RENT

VJA BRTS రోడ్ మోడరన్ సూపర్ మార్కెట్ జంక్షన్ చెర్రీస్ బార్ ఎదురుగా G+3 బిల్డింగ్ సుమారు 6 వేల చ.అ. పార్కింగ్ సౌకర్యంతో బ్యాంకులు/ ఆఫీసులకు విడిగా/మొత్తంగాగాని లీజుకు ఇవ్వబడును. ✆ 90001 91144.

TO-LET

SLV అంజని హైట్స్, Opp: పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి అన్ని సౌకర్యాలతో గేటెడ్ కమ్యూనిటీలో 3 BHK ఫ్లాట్స్ అద్దెకు కలవు. ✆ 99122 43303, 91776 66066.

రాఘవయ్యపార్కు ఎదురుగా బందరురోడ్డులో 575 చ॥అ॥ స్థలం 1వ ఫ్లోర్ ఆఫీసు, బ్యాంకులకు కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. సెల్: 98481 25471.

విజయవాడ పోరంకి ప్రభునగర్, బొప్పన హాస్పిటల్ వెనుక 3 బెడ్‌రూమ్ Flat అద్దెకు కలదు. వివరాలకు: 96403 31999.

COMMERCIAL

బందరురోడ్డు కళానికేతన్ ప్రక్కన 3500 S.Ft గల కమర్షియల్ 5th ఫ్లోరు అన్ని సౌకర్యములతో కార్పొరేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్ర: 95053 31020.

JOBS

Wanted Telecallers 2 "Y" Exp. Female Non Locals Only. Accomidation Free Per Month 30,000/- Machilipatnam. ✆ 95150 48039.

సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం+కమీషన్ మరియు టీం ఉన్న ఏజెంట్లు కావలెను. ✆ :89995 55666, 90006 16677.

Wanted English Teacher for Classes upto 5th. Salary: 10K - 12K. Whatsapp Biodata/Call 94405 79922. Abhyasa Vidyalayam, Gunadala, VJA.

Wanted Female for Table Work in Whole Sale Footwear Shop. Q: Inter/ Degree Deepak Footwear, Hanumanpet, VJA. ✆ 92472 72321.

Wanted English, PS, NS Teachers for High School. Contact: Tummala Ratna Sai Ushodaya School, Gudivada. ✆ 95818 16789.

Wanted for Fast Growing Maharashtra based organic Agro Chemicals company needs Dynamic candidates for Marketing Products in Andhrapradesh Post: Area Manager, Sales Officer, Sales Representative Qualification: Agri Diploma or B.Sc. Agri with Experience. Contact: 9689908436 Email: kploffice@gmail.com web site: www.krushitek.com

Leading Cosmotic Clinic Require Good Looking Female Manager & Pro M/F Receptionist, Therapist. Attractive Salary Freshers also Apply. ✆ 97040 42555.

Hurry Up!! Earn min Rs. 10,000/- with No Target Jobs in Reliance Nippon Life Insuracne, Elite CDA, Requires only Females for Telecaller, Tele Team Leader, Sales Officer, Admin & Receptionist, No Education Bar, Freshers are Welcome. Part Time Job also Available. Walk-in Toady & Tomorrow @ Moghalrajpuram, Vijayawada. 10am - 4pm. 7993987789/ 9866494459

Wanted Sales Manager & Executive. Preferable Exp Candidates in Milk Product. 2 Wheeler Must. Salary + TA + DA. ✆ 91000 66512.

Accountant Required M/F Exp in Tally/ Wings Software, Comp Knowledge Returns Filing & Stock Maintenance. ✆ 99631 85599.

Wanted Full Time Tally Faculty Knowledge in Multimedia will Be an Added Advantage, Benz Circle, Vijayawada. ✆ 99666 82888.

1500 లకే డి.టి.పి, ఫొటోషాప్ ఇంటర్‌నెట్ టైపింగ్ కోర్స్‌లు నేర్పించి 10,000/-ల ఉద్యోగం ఇప్పించబడును. Contact: 99851 53399.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

ఒక పాన్ ఇండియా బెస్ట్ MNC లాజిస్టిక్స్ కంపెనీ అయిన ఎగ్జిమ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ తమ విజయవాడ బ్రాంచి కొరకు 5-8 సంవత్సరాల అనుభవమున్న బిజినెస్ డెవలప్‌మెంట్ (ట్రాన్స్‌పోర్టేషన్ / ఫ్రైట్ ఫార్వర్డింగ్) & ట్రాఫిక్ సిబ్బంది కొరకు అన్వేషిస్తున్నది. ఆసక్తిగల అభ్యర్థులు 9238089018 పై సంప్రదించవచ్చు. లేదా తమ CV లను hr@eximlogistics.in కు పంపవచ్చును.

Male Hostel Incharges మరియు Asst Hostel Incharges కావలెను. Salary: 6000/- to 10000/- plus Food and Accomidation కల్పించబడును. Age: 23plus Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 92487 33340.

డేటాఎంట్రీ ఆపరేటర్స్ (పురుషులు మాత్రమే) కావలెను. పూర్తి బయోడేటాతో సంప్ర: F.No-104, HRT ఎలిగెన్సీ సీతారామనగర్, చైతన్య స్కూల్ ప్రక్కన పటమటలంక, విజయవాడ-10. ✆ 70957 52255.

Promotional Executives గా చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18-25. Qul: Inter/ Degree. ✆ 90007 14836.

జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కార్యనిర్వాహకులు (స్కూల్స్ విజిట్)గా చేయుటకు M/F మరియు టీచర్స్ కావలెను. సమతా హిందీ ప్రచార విభాగ్, ✆ 94406 60126, 0866- 2436566.

1 టౌన్ న్యూవెల్‌కమ్ ఫాస్ట్‌ఫుడ్స్ నందు క్యాషియర్‌లు, స్టాల్‌బాయ్స్ వెంటనే కావలెను. టిఫిన్ + భోజనం + జీతం. సంప్ర: 93941 61514.

కాలేజి విద్యా సంస్థలో గల క్యాంటీన్‌లో వర్కు చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. VJA, బెంజిసర్కిల్. ✆ 88861 34444.

గవర్నరుపేటలోని ప్రముఖ హోల్‌సేల్ ఆటోమొబైల్ షోరూంలో పనిచేయుటకు హెల్పర్స్ (స్త్రీ/పు) కావలెను. అ: 10వ తరగతి/ ఇంటర్. ✆ 99498 06367.

విఘ్నేష్ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ హాస్పటల్‌కి B.Com/ M.Com అర్హత కలిగిన రిసెప్షన్ ఇన్‌ఛార్జ్ మరియు పార్ట్‌టైమ్ అకౌంటెంట్ కావలెను. ✆ 0866 - 6631234.

ప్రముఖ కంపెనీలో గుడివాడ రూరల్ ఏరియాస్‌లో పనిచేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను. Ph: 95054 80331.

VJA లోని లోన్స్ & భీమా బెస్ట్ MNCకి పర్మినెంట్ & పార్ట్‌టైం ఎంప్లాయీస్ M/F కావలెను. Q: ఇంటర్ to డిగ్రీ, వ: 23 to 36, Sal: 5K to 18K, ESI, PF. ✆ 80745 99880.

DRIVERS

విజయవాడలో హెవీ లైసెన్స్ కలిగివుండి, అనుభవముగల డ్రైవర్ అర్జెంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. ✆ 99497 01249.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రో॥ 7200/- 10-9 & 15-9 ★ కాశిమినిటూర్, కాశి, ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్7674806567

కావేరి పుష్కర యాత్ర ది.20/9/17, 4రో॥ 12 క్షే॥ A.C బస్సు 4,500/- N/ A.C బస్సు 3,500/- రూ. 1 పూ॥భో॥, 2 పూ॥ టిఫిన్ (కాణిపాకం, శ్రీరంగం, చిదంబరం మొ॥) ✆ 94917 28869.

ఆటల పోటీలు నిర్వహించాలి



మాట్లాడుతున్న సాంబశివరావు

విజయవాడనగరపాలక సంస్థ: బాలల దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి పలు సాస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ స్పోర్ట్స్ కమిటీ ఛైర్‌పర్సన్ జాస్తి సాంబశివరావు అన్నారు. నగరంలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో సోమవారం ఈ కమిటీ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన అధికారులకు తగిన సూచనలు చేస్తూ బాలల దినోత్సం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు నగరపాలక సంస్థ పాఠశాలల బాలలకు పలు ఆటల్లో పోటీలు నిర్వహించాలని తెలిపారు. ప్రధానంగా వాలీబాల్, యోగా, త్రోబాల్, టెన్నికాయిట్, కబడ్డీ, అథ్లెటిక్స్, లాంగ్ జంప్, షార్టుపుట్, వ్యాసరచన, చిత్రలేఖనం, వ్యక్తిత్వం, బృంద నృత్యాలు పోటీలు నిర్వహించాలని సూచించారు. మరోవైపు 1,2,3 తరగతుల విద్యార్థులకు కప్పగంతులు, లెమన్‌స్పూన్, నీడిల్, త్రెడ్ వంటి పలురకాల ఆటలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో అధికారులు దుర్గాప్రసాద్,శేఖర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మోడరన్ పెంటాథ్లాన్ పోటీలకు ఎంపిక



శరశ్చంద్రపాణిని అభినందిస్తున్న సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి లక్ష్మణరావు, ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, పీడీ .సంజీవరెడ్డి

విజయవాడ క్రీడలు: మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి శరశ్చంద్రపాణి అంతర్జాతీయ మోడరన్ పెంటాథ్లాన్ పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు ఎం.సంజీవరెడ్డి సోమవారం తెలిపారు. ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు పుణెలో జరిగిన జాతీయ మోడరన్ పెంటాథ్లాన్, ట్రయాథ్లాన్ ఛాంపియన్‌షిప్‌లో ఆయన కనబరచిన ప్రతిభ ఆధారంగా వచ్చే నెల 20 నుంచి 24వ తేదీ వరకు స్పెయిన్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించాడన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పి.లక్ష్మణరావు, కన్వీనర్ పీఎల్ఎన్‌ప్రసాద్, కళాశాల డైరెక్టర్ ఎం.సాంబశివరావు, ప్రిన్సిపల్ కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారని ఆయన తెలిపారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

రిపబ్లిక్ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాయప్ప

నందిగామ: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ఆయన మునిమనవడు ఆనంద్‌రాజ్ అంబేడ్కర్ రిపబ్లిక్ సేన పార్టీని ఏర్పాటు చేశారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొలుకులపల్లి రాయప్ప తెలిపారు. స్థానిక ఎన్జీవో హోంలో సోమవారం అంబేడ్కర్ ఆలోచనా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మెజార్టీ ఓటర్లు అణగారిన వర్గాల వారే ఉన్నారని తెలిపారు. ఇప్పటికి పేదరికం, అవమానంతోనే దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఓటు విలువ తెలియజేసి, రాజ్యాధికారం లక్ష్యంగా రిపబ్లిక్ సేన పార్టీ పని చేస్తుందని చెప్పారు. దీనికోసం దేశవ్యాప్తంగా ఆనంద్‌రాజ్ అంబేడ్కర్ పర్యటిస్తున్నారని తెలిపారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శిగా కురగంటి హనుమంతురావు, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కొలుకులపల్లి రమేష్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా కట్టా సునీల్, పార్టీ జిల్లా అధ్యక్షునిగా కటారపు శాంతారావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా కె.వి.నరసింహారావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షునిగా పఠాన్ కరీముల్లా, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా కలతోటి అజయ్‌కుమార్, మొగిలిపల్లి లక్ష్మీకాంతంను ఎన్నుకున్నారు.

కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలి

★ ప్రజా గ్రంథాలయాల సంచాలకురాలు పార్వతి

★ మాండ్యా క్లస్టర్‌కు ఓవరాల్ ఛాంపియన్

★ ముగిసిన ప్రాంతీయ స్థాయి కబడ్డీ, వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు



విద్యార్థినికి మొదటి బహుమతి అందిస్తున్న పార్వతి

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే : చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే : నూతన ఆవిష్కరణలకు నవోదయాలు నాంది పలకాలని పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ పి.పార్వతి కోరారు. చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో మూడు రోజుల పాటు నిర్వహించిన దక్షిణ భారతదేశ ప్రాంతీయ స్థాయి కబడ్డీ, వైజ్ఞానిక ప్రదర్శన పోటీల ముగింపు కార్యక్రమంలో సోమవారం రాత్రి ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించేందుకు నిజాయతీగా కృషి చేయాలన్నారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. నవోదయ విద్యాలయ సమితి ప్రాంతీయ సహాయ సంచాలకుడు బి.ప్రభాకర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాల ద్వారా ఎంతో మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు రూపుదిద్దుకున్నారన్నారు. ప్రాంతీయ స్థాయి పోటీల పరిశీలకుడు గుణశేఖరన్ మాట్లాడుతూ పోటీలు విజయవంతంగా నిర్వహించిన మద్దిరాల నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్‌వీడీ విజయకుమారి, వైస్ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య నవోదయ ప్రగతిని వివరించారు.

జాతీయ స్థాయికి ఎంపికైన ప్రదర్శనలివే

దక్షణ భారతదేశ నవోదయ విద్యాలయాల ప్రాంతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 6 విభాగాలలో 12 ప్రదర్శనలు కాన్పూరులో జరిగే జాతీయ స్థాయి ప్రదర్శన పోటీలకు ఎంపికయ్యాయి. సైన్స్ విభాగంలో మద్దిరాల జవహర్ నవోదయకు ప్రథమ స్థానం లభించింది. విద్యార్థిని కెఎం షిఫ్రా రూపొందించిన మత్తు పదార్థాల వల్ల మానవ శరీరంలో జరిగే పరిణామాలను వివరించిన తీరుకు ఈ బహుమతి దక్కింది. మైసూర్ నవోదయ విద్యార్థిని అర్జున్ ఎస్ గౌడాద స్మార్ట్ ఐడల్ హెల్మెట్ ప్రదర్శనకు ద్వితీయ స్థానం, నల్గొండ నవోదయ విద్యార్థి బి.అరవింద్ రూపొందించిన ఆర్గానిక్ ఇన్ ఆర్గానిక్ ఫామింగ్ విత్ ఫుడ్ సెక్యూరిటీ ప్రదర్శనకు తృతీయ స్థానం దక్కింది. సోషల్ సైన్స్ విభాంగలో కొట్టాయం నవోదయ విద్యార్థిని ఎ.జాన్స్‌డ్యానియేల్ రూపొందించిన 70 ఏళ్ల స్వాతంత్ర్య సాధన ప్రదర్శనకు ప్రథమ స్థానం, షిమోగా నవోదయ విద్యార్థిని సంజన రూపొందించిన 70 ఏళ్ల స్వాతంత్ర్యానికి ద్వితీయ స్థానం, మద్దిరాల నవోదయ విద్యార్థి కె.నాగవెంకట గోపి రూపొందించిన ఆధునిక కలల భారతానికి తృతీయ స్థానం లభించాయి. గణిత విభాగంలో నార్త్ కెనరా నవోదయ విద్యార్థి రాజీవ్‌భట్టు రూపొందించిన ఆప్టిమల్‌క్యాన్స్ మాస్స్ ఇన్ హ్యూమన్‌బాడీ ప్రదర్శనకు ప్రథమ స్థానం, మద్దిరాల విద్యార్థి బాలవెంకటగణేష్ రూపొందించిన స్పేస్ మేనేజ్‌మెంట్‌కు ద్వితీయ స్థానం లభించాయి. ఎస్‌యుపీడబ్ల్యూ విభాగంలో చిత్తూరు నవోదయ విద్యార్థిని సుప్రియకు ప్రథమ, పాల్కాడ్ విద్యార్థిని ఆషాథెరిసాకు ద్వితీయ స్థానం, ఐసీటీ విభాగంలో కన్నూర్ నవోదయ విద్యార్థి విష్ణుకు ప్రథమ, విజయనగరం నవోదయ విద్యార్థి లోకేష్‌నాయుడుకు ద్వితీయ, సెమినార్ విభాగంలో మలప్పురం నవోదయ విద్యార్థిని ఆషాపాతిమాకు ప్రథమ, షిమోగా విద్యార్థి మిన్ను మనోజ్‌కు ద్వితీయ బహుమతి లభించాయి.

ఓవరాల్ ఛాంపియన్‌గా మాండ్యా క్లస్టర్

మద్దిరాల జవహర్ నవోదయలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి కబడ్డీ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా మాండ్యా క్లస్టర్ విజయం సాధించింది. రన్నర్ ఛాంపియన్‌గా శ్రీకాకుళం క్లస్టర్ గెలిచింది. కబడ్డీ పోటీలలో పాల్గొన్న 324 మంది క్రీడాకారులలో 72 మందిని కాన్పూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

అమరావతి సమాచారం



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై నటరాజ మండప మార్గంలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మహిళలు రాహుకేతు పూజ చేస్తారు. నిమ్మకాయ దొప్పల్లో ఆవునెయ్యితో దీపారాధన చేసి మహిళలు స్వయంగా ఈ పూజను చేస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 3 గంటలకు సుప్రభాత సేవ అనంతరం జగన్మాత దుర్గమ్మకు వస్త్రాలంకృత సేవ నిర్వహిస్తారు. రూ.25 వేలు చెల్లించిన ఆరుగురు భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు. హారతి ఇచ్చిన అనంతరం వారికి అమ్మవారి తొలి దర్శనం చేయిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు శాంతి కళ్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు నిర్వహిస్తారు.



రూ.300 దర్శనం టిక్కెట్లు : సెప్టెంబరు 7 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

కాటేజీలు: అక్టోబరు 27 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు కేటాయిస్తారు. **అర్జిత సేవలు :** అక్టోబరు 28వ తేదీ పుష్పయాగం కారణంగా సహస్రదీపాలంకరణ సేవ మినహా మిగతా సేవా టిక్కెట్లు జారీచేయరు. అక్టోబరు 29వ తేదీకి బుధవారం ఇవ్వనున్నారు.

ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

గమనిక : దర్శనం, సేవా టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్ కార్డులలో ఏదో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

★ రూ.300 టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

★ సేవా టిక్కెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు కచ్చితంగా కేంద్రానికి రావాలి.

★ వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు అంగీకరించరు.

★ కేంద్రం తెరిచి ఉండే వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు.

-న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

స్వరాజ్యమైదాన్ రైతుబజారులో (నిన్నటి ధరలు)

విజయవాడ సబ్‌కలెక్టరేట్: వంకాయలు రూ.22/28, టమాట రూ.30, బెండ రూ.12, పచ్చిమిర్చి రూ.19, కాకర రూ.12, బీర రూ.14, క్యాబేజి రూ.17, క్యారెట్ రూ.44, దొండ రూ.18, బంగాళదుంప రూ.13, ఉల్లిపాయలు రూ.20, గోరుచిక్కుళ్లు రూ.20, దోస రూ.12, సొర రూ.12/10, పొట్ల రూ.10/12, అరటికాయ రూ.8/7, చామదుంప రూ.25, ములక్కాయ రూ.5/6, ఆకు కూరలు కట్ట రూ.2, కంద రూ.24, బీట్‌రూట్ రూ.26, కీరదోస రూ.20, బీన్స్ రూ.52, క్యాప్సికమ్ రూ.42, నిమ్మ (డజను) రూ.14/16, కొత్తిమీర కట్ట రూ.7/14, పుదీనా రూ.3/7, ముల్లంగి రూ.8, పచ్చిమామిడి రూ.6/8, అల్లం రూ.64. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.

3న ఉమెన్ ఆన్ వీల్స్ స్కూటర్ ర్యాలీ

పటమట, న్యూస్‌టుడే: ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ 50 ఏళ్ల గోల్డెన్ జూబ్లీ సందర్భంగా టాప్‌గేర్ ఈవెంట్స్, మహిళా మిత్ర, విజయవాడ పోలీస్ శాఖ, మహిళా మండలి ఆధ్వర్యంలో సెప్టెంబరు 3న 'ఉమెన్ ఆన్ వీల్స్' స్కూటర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షురాలు జి.రస్మి ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు గురించి అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల యువతులు, మహిళలు ర్యాలీలో పాల్గొనవచ్చని అన్నారు. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనవసరం లేదన్నారు. ర్యాలీలో పాల్గొనే వారికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఉండాలన్నారు. ర్యాలీలో పాల్గొనదలచిన వారు ఈ నెల 31వ తేదీలోపు తమ పేర్లను 9849081733, 9885033567 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

నగరంలో ఈనాడు

★ ఉదయం 9.30 గంటలకు గవర్నర్‌పేట కారల్‌మార్క్స్‌రోడ్డులోని భారత మహిళామండలిలో మహిళలకు ఉచిత వైద్యశిబిరం, క్యాన్సర్ బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్ట్, 2డి ఎకో, ఈసీజీ, బీఎండీ, రక్తపోటు, మధుమేహ ఉచిత పరీక్షలు.

★ ఉదయం 10 గంటలకు దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో జె.ఎం.ఎస్.యోగభారతి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, సుమతీ శతక పఠనం, విద్యార్థుల నృత్యప్రదర్శన.

★ ఉదయం 10.30 గంటలకు గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో పౌరహక్కుల సంఘం సదస్సు, గోడపత్రిక ఆవిష్కరణ.

★ సాయంత్రం 5 గంటలకు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషాదినోత్సవం.

– న్యూస్‌టుడే, గవర్నర్‌పేట.

ద.మ.రైల్వే ఇంటర్ డివిజనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు

బెజవాడ డివిజన్ జట్టు ఎంపిక



ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే బెజవాడ డివిజన్ జట్టుతో సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ (ఆర్‌పీఎఫ్), స్పోర్ట్స్ అధికారి ఎస్‌ఆర్‌గాంధీ, తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే ద.మ.రైల్వే ఇంటర్ డివిజనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే బెజవాడ డివిజన్ జట్టును సోమవారం వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు వెల్లడించారు. రైల్వే స్టేడియంలో 15 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరం అనంతరం తుది జట్టును సోమవారం ఎంపిక చేశామని పేర్కొన్నారు. శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ (ఆర్‌పీఎఫ్) ఎస్ఆర్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను అభినందిస్తూ.. మెరుగైన ప్రతిభను ప్రదర్శించి విజేతగా నిలవాలని సూచించారు. జట్టు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి.

జట్టు ఇదే: నిరోషన్ మణి (కెప్టెన్), ఎడ్విన్, చంద్రశేఖర్, వంశీకృష్ణ, మోహనరావు, ఎస్.వీరబాబు, జె.నాగార్జున, పి.కృష్ణ, ఎస్‌కేజావెద్, పి.సంపత్‌కుమార్, సి.హరికృష్ణ, ఎ.రాజ, జె.శ్రీనివాస్, జీఎస్‌రెడ్డి, డి.అనిల్‌కుమార్, టి.రాబర్ట్ కెనెడీ, వి.సతీష్‌కుమార్‌లు ఎంపికయ్యారు. ఈ జట్టుకు కోచ్‌గా వి.కణ్ణన్, మేనేజరుగా ఎన్.అర్జునరావు నియమితులయ్యారు.

దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో పసుపు ధరలు



కొమ్ములు	5200	6875
కాయ	5500	6800

(247.5 క్వింటాళ్ల అమ్మకం జరిగింది)

గురుకుల ఉపాధ్యాయుల ఎంపిక

ఉయ్యూరు: జిల్లాలోని ఆరు గిరిజన గురుకుల పాఠశాలల్లో పొరుగుసేవల విధానం ద్వారా ఉపాధ్యాయుల ఎంపిక కార్యక్రమం జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ఈ నెల 30, 31, సెప్టెంబరు 1వ తేదీల్లో నిర్వహించనున్నట్లు డిప్యూటీ గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమేష్ తెలిపారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన, డెమో తరగతి పరిశీలన జరుగుతుందన్నారు. పటమటలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తారన్నారు. దరఖాస్తులు ఇచ్చిన అభ్యర్థులు హాజరు కావాలని ఆయన కోరారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)



అర్జున్‌రెడ్డి.. శకుంతల, శైలజ, సౌమ్య, నీలిమ, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), రాంగోపాల్, దుర్గామహల్, వెంకటకృష్ణ (పోరంకి), రామచంద్ర (కంకిపాడు), వెంకటేశ్వర డీలక్స్ (ఇబ్రహీంపట్నం)

వివేకం.. అలంకార్, స్వాతి, శ్రీనివాసమహల్, రాఘవేంద్ర, వినాయక్, విజయలక్ష్మి (కానూరు), విజయలక్ష్మి (కంకిపాడు), శివకృష్ణ (కొండపల్లి),

వి.ఐ.పి. -2.. జయరాం, వెంకటస్వర్ణ ప్యాలెస్, శ్రీనివాస (పోరంకి), **లై..** స్వర్ణాప్యాలెస్, **ఆనందో బ్రహ్మ..** వెంకటేశ్వర ప్యాలస్, రాజకుమారి, రామకృష్ణ,

Annabelle, A Gentleman.. నవరంగ్, **సోగ్గాడే చిన్నినాయనా..** కళ్యాణచక్రవర్తి, **నేనే రాజు నేనే మంత్రి..** అన్నపూర్ణ, శ్రీచంద్ర (కంకిపాడు), **జయ జానకి నాయక..** అప్సర, వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), బాలాజీ (ఇబ్రహీంపట్నం), **ఫిదా..** కపర్థి, **వివేకం, ఆనందో బ్రహ్మ..** బాలాజీ సినీవిల్లా (పోరంకి),

రవీంద్రసినిమాస్ (పాయకాపురం): వివేకం, అర్జున్‌రెడ్డి, వి.ఐ.ఇపి.-2, నేనేరాజు నేనే మంత్రి, ఆనందో బ్రహ్మ

జి3 - రాజ్, యువరాజ్: అర్జున్‌రెడ్డి, వివేకం, వి.ఐ.పి.-2, ఆనందో బ్రహ్మ,

మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): అర్జున్‌రెడ్డి, వి.ఐ.పి.-2, వివేకం

సినీ పోలీస్ (PVP) (యం.జి. రోడ్): వివేకం, అర్జున్‌రెడ్డి, ఆనందోబ్రహ్మ, వి.ఐ.పి.-2, నేనేరాజు, నేనేమంత్రి, ఫిదా, జయ జానకి నాయక, Annabelle తెలుగు, A Gentleman.. (హిందీ)

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): A Gentleman.. (హిందీ), ఆనందోబ్రహ్మ, Annabelle (తెలుగు) అర్జున్‌రెడ్డి, Dark Tower, **ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, Quidi Band (హిందీ), వి.ఐ.పి.-2, వివేకం, జయ జానకి నాయక,**

Y. Screens: (బస్టాండ్): అర్జున్‌రెడ్డి, వి.ఐ.పి.-2, వివేకం, ఆనందో బ్రహ్మ

రాజధాని యువతకు.. నూతన సొబగులు

సెలూన్ ప్రారంభించిన సినీ తార పూజా హెగ్డే


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పూజా, జావేద్

కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: హెయిర్‌స్టైల్ డిజైన్ల ఐకాన్ జావేద్ హబీబ్ నూతన సెలూన్‌ను డీజే ఫేం పూజా హెగ్డే సోమవారం ప్రారంభించారు. రాజధాని యువతకు హెయిర్ స్టైల్‌లో నూతన అందాలు తీర్చిదిద్దడానికి ఇది తోడ్పడుతుందని ఆమె అన్నారు. రమేష్ ఆస్పత్రి జంక్షన్‌లో ఈ సెలూన్‌ను ప్రారంభించారు. ప్రస్తుత మహిళలు, యువతలో హెయిర్‌స్టైల్ పట్ల అవగాహన బాగా పెరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధిక శాతం యువత ఉండే ప్రాంతాల్లోనే సెలూన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తాను నటించిన ముకుందా, దువ్వాడ జగన్నాథం సినిమాల అనుభవాలను యువతతో పంచుకున్నారు. సినీ నటి పూజాను చూడడానికి కళాశాల విద్యార్థులు ఉత్సాహం చూపారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాధాకృష్ణ, రవిచంద్ర, కిలారి కోటేశ్వరరావు, ఎం.రమేష్, మాసాబత్తుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

నదుల చరిత్రపై అవగాహన అవసరం


గ్రంథావిష్కరణ చేస్తున్న నరసింహరాజు, వెంకటేశ్వర్లు, కోటేశ్వర శర్మ

సత్యనారాయణపురం, (విజయవాడ): భారతావనిలో నదులకు ప్రాధాన్యమున్న క్రమంలో వాటి చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ముత్యాలంపాడులోని పార్వతీసమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు నరసింహరాజు అన్నారు. సనాతన ధార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు స్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మ రచించిన కావేరి నది పుష్కర ప్రాశస్త్యం గ్రంథాన్ని సోమవారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు. సిద్ధేశ్వరి పీఠం విజయవాడశాఖ నిర్వాహకులు భాగవతులు వెంకటేశ్వర్లు, రచయిత కోటేశ్వరశర్మ గ్రంథ ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఈ విషయాలు అందరికీ తెలియాలని ఉచితంగానే అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న కావేరి నది పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ఈ గ్రంథాన్ని రచించినట్లు ఆయన తెలిపారు.

న్యాయవాదుల చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: లా కమిషన్ ప్రతిపాదన మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన న్యాయవాదుల చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) న్యాయవాదులు దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా సోమవారం బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) హాలులో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలూ రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చట్ట సవరణలోని ప్రతిపాదనలు న్యాయవాద వృత్తి స్వయం ప్రతిపత్తిని కాలరాసే విధంగా ఉందన్నారు. బార్ కౌన్సిల్‌లో క్రమశిక్షణ సంఘంలోను న్యాయవాది కాని, న్యాయవ్యవస్థకు సంబంధం లేని వారికి ప్రాధాన్యాన్ని కల్పించడం ద్వారా న్యాయవ్యవస్థ న్యాయవాదులపై పెత్తనం చెలాయించే విధంగా ఉందన్నారు. న్యాయవాదికి కనీసం తమ నిరసనను తెలియజేసే

విజయవాడలో న్యాయవాదుల నిరసన

హక్కులు లేవని, కోర్టుల బహిష్కరణ కోర్టులధిక్కారం కిందకు వస్తుందంటూ చట్ట సవరణలలో రూపొందించడం అన్యాయమన్నారు. ప్రస్తుతం న్యాయవాద వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యను పట్టించుకోకుండా వాటికి సరైన పరిష్కారాలు చూపకుండా సవరణల ద్వారా న్యాయవాదులపై పెత్తనం చెలాంచే విధంగా సవరణ చేపట్టడం దుర్మార్గమైన చర్యన్నారు. న్యాయవాదులు బిల్లుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐలూ కార్యదర్శి సంపర శ్రీనివాస్, బి.రవి, బీబీఏ అధ్యక్షులు సోము కృష్ణమూర్తి, కందుల శ్రీనివాస్, సాయి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ కూడలిలో టీఎన్టీయూసీ సంబరాలు


మిఠాయిలు తినిపించుకుంటున్న టీఎన్టీయూసీ నాయకులు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ అమలుచేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మూడున్నర సంవత్సరాల్లో చేసిన అభివృద్ధికి నంద్యాల ప్రజలు పట్టం కట్టారని టి.ఎన్.టి.యు.సి. అర్బన్ అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, తెదేపా లీగల్ సెల్ ఛైర్మన్ నెల్లిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. నంద్యాలలో తెదేపా ఘన విజయాన్ని పురస్కరించుకుని లెనిన్‌సెంటరులో టి.ఎన్.టి.యు.సి. నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించి ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ మధ్య నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు నెల రోజులుగా నంద్యాలో ప్రచారం నిర్వహించారన్నారు. ఆయన ఇన్‌చార్జిగా ఉన్న నాలుగు డివిజన్లలో తెదేపా అత్యధిక ఓట్లు సాధించినట్లు తెలిపారు. గతంలో అక్కడ వైకాపాకు గట్టి పట్టు ఉందని తెలిపారు. నంద్యాల ఓటమితో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పనికి రారని తేలిపోయిందని గొట్టుముక్కల రఘు ఎద్దేవా చేశారు. తెదేపా లీగల్ సెల్ ఛైర్మన్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ చంద్రబాబునాయుడి ప్రజా సంక్షేమ కార్యక్రమాలే తెదేపాను ప్రజలకు దగ్గర చేసాయన్నారు. 2019 ఎన్నికల్లో ఇదే విధంగా తెదేపా ఘనవిజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. అర్బన్ అనుబంధ సంఘాల ఇన్‌చార్జి కోగంటి రామారావు, అర్బన్ ఉపాధ్యక్షుడు దాసరి కనకారావు, తుమ్మలపెంట శ్రీనివాసులు, అధికార ప్రతినిధి పరుచూరి ప్రసాద్, సుధాకర్, రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవం..వివాదాస్పదం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: విజయవాడ లెనిన్ కూడలిలో టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నంద్యాల విజయోత్సవ సంబరాలు వివాదాస్పదమయ్యాయి. నంద్యాలలో ఓడిపోతే గుండు చేయించుకుంటానంటూ విజయవాడ మధ్య నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఎన్నికల సమయంలో వైకాపా ఎమ్మెల్యే రోజాతో సవాల్ చేశారు. వైకాపా ఓడిపోతే రోజా గుండు చేయించుకోవాలని కోరారు. నంద్యాల ఓట్ల లెక్కింపు జరుగుతుండగానే కొందరు టీఎన్టీయూసీ కార్యకర్తలు లెనిన్‌కూడలికి చేరుకొని గుండుతో కూడిన రోజా చిత్రాలను ప్రదర్శించి ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ సమయంలో అక్కడకు చేరుకొన్న అర్బన్ టీఎన్టీయూసీ అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం రోజా చిత్రపటాలతో నిరసన చేపట్టవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాటీ్న: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మీస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్ళామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

సుబాబుల్ రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

నందిగామ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సుబాబుల్ రైతుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. విజయవాడలో సోమవారం మంత్రి కార్యాలయంలో వామపక్ష నాయకులు, యార్డు ఛైర్మన్లు, తెదేపా నాయకులతో సమావేశం నిర్వహించారు. సుబాబుల్ కర్రను కంపెనీలు సక్రమంగా కొనుగోలు చేయడం లేదని, గిట్టుబాటు ధర ఇవ్వట్లేదని వామపక్ష నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే ధర అమలయ్యేలా కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. వామపక్షాలు, ఇతర పార్టీలు ఇతర జిల్లాల్లో ఒక రకంగా, కృష్ణా జిల్లాలో మరో రకంగా వ్యవహరించడం తగదని సూచించారు. ఆయా జిల్లాల నాయకులతో మాట్లాడి అందరు ఒకే తాటిపై ఉండి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. దీనికోసం మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డితో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. ఎస్పీఎం కర్మాగారం బకాయిలను సాధ్యమైనంత త్వరలో రైతులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. చందర్లపాడు మండలంలో ఎత్తిపోతల పథకాల వద్ద రైతుల నుంచి ఇష్టానుసారం డబ్బులు వసూలు చేస్తున్నారని వామపక్ష నాయకులు తెలిపారు. దీనిపై ఆయన మాట్లాడుతూ అన్నింటికి లెక్కలు ఉండాలని, దీనిపై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, యార్డు ఛైర్మన్లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవరావు, వామపక్ష నాయకులు యార్లగడ్డ జోయ, చుండూరు సుబ్బారావు, చనుమోలు సైదులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల విజయం వైకాపాకు చెంపపెట్టు

రాబోయే ఎన్నికల్లో తెదేపా అఖండ విజయానికి నాంది ★ జిల్లా తెదేపా అధ్యక్షుడు బచ్చుల

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: నంద్యాలలో తెదేపా విజయం వైకాపాకు చెంపపెట్టు అని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. రహదారులు భవనాల శాఖ అతిథిగృహంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన నంద్యాల విజయం పట్ల హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరుకు, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థతకు నంద్యాల ప్రజలు నీరాజనం పట్టారన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు తమ నమ్మకాన్ని బహిర్గతం చేశారనడానికి నిదర్శనమన్నారు. తాను ప్రతిపక్ష నాయకుడిని అన్న విషయాన్ని కూడా మరిచి రాజకీయ విలువలకు తిలోదకాలిచ్చిన జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ఉచితానుచితాలు మరిచి చేసిన అభ్యంతరకర వాఖ్యలు నచ్చని నంద్యాల ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు. వచ్చే ఏడాది తమ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న బచ్చుల అర్జునుడు

వస్తోందనడమే కాకుండా తనకు తానే సీఎంగా సంబోధించుకుంటూ పగటికలలు కంటున్న జగన్ ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం మేలనీ, వచ్చే ఎన్నికల్లో వైకాపాకు కనీసం ఉనికి చాటుకునే పరిస్థితులు కూడా ఉండవన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అఖండ విజయానికి నంద్యాల విజయమే నాంది అన్నారు. నంద్యాలలో విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులకు, ప్రతిష్టాత్మక విజయాన్ని అందించిన నంద్యాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ పురపాలక సంఘ ఎన్నికల్లో కూడా వైకాపాకు ఓటమి తప్పదన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు, అధికార ప్రతినిధి బూరగడ్డ రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రతిపక్షనేత జగన్, ఆపార్టీ నాయకులు స్థాయిని దిగజార్చుకుని ప్రభుత్వంపై అసత్య విమర్శలు చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించినా ప్రజలు తగురీతిన తీర్పు ఇవ్వడం హర్షణీయమన్నారు. జగన్ చేసిన వాఖ్యలు ప్రజలక నచ్చలేదనడానికి పార్టీ అభ్యర్థికి అఖండ మెజార్టీ రావడమే నిదర్శనమన్నారు. పార్టీ కార్యదర్శి పీవీ ఫణికుమార్ మాట్లాడుతూ ఆర్థికలోటు ఉన్న రాష్ట్రంలో విద్యుత్తు, సాగునీటి సమస్యల నిర్మూలనకు చంద్రబాబు చేసిన కృషి ఎవరూ మరువలేనిదన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో రోగ నిర్ధరణ



మాట్లాడుతున్న జగదీశ్వరరావు

గన్నవరం, న్యూస్‌టుడే : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సకాలంలో పశు వ్యాధులను నిర్ధరణ చేయవచ్చు. దీనివల్ల రైతులకు కలిగే నష్టాన్ని తగ్గించవచ్చని శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడు డాక్టర్ ఎస్.జగదీశ్వరరావు అన్నారు. పాడి పశువులు-పెంపుడు జంతువుల్లో వ్యాధి నిర్ధరణ, పరీక్షలు అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులను సోమవారం ఆయన గన్నవరం ఎన్టీఆర్ పశువైద్య కళాశాల పశు చికిత్స సముదాయ భవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆధునిక విధానంతో రోగ నిర్ధారణ పరీక్షలు విశ్వవిద్యాలయంలో జరుగుతున్నాయని అన్నారు. ఆ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పశు వైద్యులకు తెలియజేయటానికి నిర్ణయించినట్లు చెప్పారు. నూతనంగా వచ్చిన శాస్త్రీయ ఆధునిక రోగ నిర్ధారణ పరీక్షలను పల్లెవరకు తీసుకురావటం కోసం అన్ని జిల్లాల్లో వైద్యులకు శిక్షణకు పిలిచినట్లు చెప్పారు. రాష్ట్రంలోని మూడు పశు వైద్య కళాశాలల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పశువుల్లో వచ్చే జీర్ణ, స్వాశ కోశ వ్యాధులు, గుండె జబ్బులు, మూత్రపిండం, కాలేయ సంబంధిcత వ్యాధులను ప్రారంభ దశలో నిర్ధారించి మరణాలను నియంత్రించవచ్చని వివరించారు. ఎన్టీఆర్ పశువైద్య సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సంయుక్త సంచాలకులు డాక్టర్ సూర్యకుమార్ మాట్లాడుతూ.. తమ సమస్యను తెలియజేసే జ్ఞానాన్ని మనుషులకు దేవుడు కల్పించాడని, కానీ పశువులకు ఇవ్వలేదన్నారు. వాటి శరీర అంతర్భాగంలో ఏర్పడిన రుగ్మతలను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, విభాగాధిపతి డాక్టర్ కావూరి సధాశివరావు, నిర్వాహకులు డాక్టర్ వి.వైకుంఠరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ స్వయంకృతమే నంద్యాలలో ఓటమి

తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య

కృష్ణలంక, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా భారీ విజయానికి వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి స్వయంకృతాపరాధమే కారణంగా తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ వైకాపా ఘోర పరాజయం జగన్‌కు చావుదెబ్బగా అభివర్ణించారు. కాగా ఉప ఎన్నిక పరాజయానికి చంద్రబాబునాయుడు రూ.200 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా జగన్ వ్యాఖ్యానిస్తుండటం ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రిపట్ల అనుచితంగా వ్యాఖ్యానించడాన్ని నంద్యాల ప్రజలు ఈసడించుకున్నట్లు చెప్పారు. నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి పాలనపట్ల అచెంచల విశ్వాసంతో ప్రజలు సైకిల్ గుర్తుకు మూకుమ్మడిగా ఓట్లేసి చంద్రబాబుకు మద్దతు తెలిపారన్నారు. జగన్ తన ఓటు బ్యాంకుగా చెప్పుకుంటున్న కొన్ని వర్గాలు కూడా ఆయనను తిరస్కరించి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచారన్నారు. జగన్ అసభ్య, అసందర్భ వ్యాఖ్యలతోపాటు తోటి మహిళలే ఈసడించుకునే రీతిలో వ్యాఖ్యలు చేసిన రోజా తెదేపా గెలుపుకు పరోక్షంగా సాయపడిందన్నారు. ఏమాత్రం స్థిరత్వం లేని నాయకత్వంతో పార్టీని నడిపిస్తున్న జగన్ ఇప్పటికైనా తీరుమార్చుకోకుంటే ఇదే తరహా తీర్పు 2019లో పునరావృతమయ్యే అవకాశం ఉందన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు పట్ల అవాకులు పేలితే బహిరంగంగా రాష్ట్రంలో మసలే వెసులుబాటును కూడా జగన్ కోల్పోతారని హెచ్చరించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి: మేయర్

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టే వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని మేయర్ కోనేరు శ్రీధర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రాంగణంలో రూ.32 కోట్లతో చేపడుతున్న జీ+8 భారీ భవన నిర్మాణపు పనులపై ఆయన ఇంజినీరింగ్, క్వాలిటీ కంట్రోల్ విభాగపు అధికారులతో తన కార్యాలయంలో సోమవారం ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ముందుగా జీ+8 భవన నిర్మాణపు పనులను పరిశీలించారు. ఆపై అధికారులకు తగిన సూచనలిస్తూ ఆయా భారీ భవన నిర్మాణానికి సంబంధించి ప్రతీ అంతస్తు శ్లాబువేసే ముందు తప్పనిసరిగా థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోల్ వారితో తగిన పరీక్షలు చేయించాలన్నారు. మరో వైపు ఆయా నిర్మాణంలో ఆలస్యం జరక్కుండా ఉండేందుకు వీలుగా థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఆధ్వర్యంలో ఒకరిని సాంకేతిక పర్యవేక్షకుడిగా నియమించుకోవాలని మేయర్ కోరారు. ఆ వ్యక్తి ద్వారా నిత్యం సాంకేతిక అంశాలపై తనకు నివేదిక అందించేలా చూడాలని ఆదేశించారు. గుత్తేదార్ల సమన్వయంతో ఆయా భవన నిర్మాణపు పనులు వేగంగా పూర్తిచేయాలని తెలిపారు. నగరంలో జరిగే వివిధ అభివృద్ధి పనుల్లో క్వాలిటీ కంట్రోల్ తనిఖీ తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అధికారులు అంకయ్య, ఆదిశేషు,ఐజాక్ ప్రభాకర్, పాండురంగారావు పాల్గొన్నారు.

నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరాన్ని అందంగాను, ఆహ్లాదకరంగాను మరింత ఆకర్షణీయంగాను తీర్చిదిద్దేందుకు అనువైన చర్యలు తీసుకుంటున్నామని పార్లమెంటు సభ్యుడు కేసినేని శ్రీనివాస్, మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ జె.నివాస్ అన్నారు. రూ.20 లక్షల వ్యయంతో పాతబస్‌స్టాండ్ సమీపంలోని కేఎల్‌రావు విగ్రహం ఐలాండ్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన పౌంటేన్‌తోపాటు, గ్రీనరీ, ఇతర పనులను స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామితో కలిసి వీరు సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. . కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



పౌంటేన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ కేసినేని శ్రీనివాస్, మేయర్ కోనేరు శ్రీధర్,కమిషనర్ జె.నివాస్

అభివృద్ధికి పట్టం కట్టారు: మేయర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నంద్యాలలో తెదేపా ఘన విజయం సాధించడంతో నగరపాలక సంస్థ పాలకపక్షం సోమవారం సాయంత్రం కౌన్సిల్ హాలు ప్రాంగణంలో కేక్ కోసి విజయోత్సవం కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ అభివృద్ధిని కోరుకుంటున్న నంద్యాల ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటువేసి గెలిపించారన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా తెదేపానే గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపమేయర్ గోగుల రమణారావు, కార్పొరేటర్లు మహేశ్, హరనాథ్ స్వామి, కోఆప్షన్ సభ్యురాలు ఉషారాణి పాల్గొన్నారు.

భవానీపురం, న్యూస్‌టుడే: నంద్యాల ప్రజలు నిజాయితీకి, అభివృద్ధికి పట్టం కట్టారని మధ్య నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నిక విజయాన్ని పురస్కరించుకుని కేశినేని భవన్ వద్ద తెదేపా నేతలు సోమవారం సంబరాలు నిర్వహించారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాల్లో అవినీతిపరులు, హింసావాదులకు స్థానం లేదని ఈ ఎన్నికల ద్వారా నిరూపితమైందన్నారు. బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి కె.పట్టాభిరామ్, తెదేపా నేతలు గన్నె ప్రసాద్, తాడి శకుంతల, తదితరులు పాల్గొన్నారు.



మేయర్‌కు కేకు తినిపిస్తున్న ఉపమేయర్



చిన్నారులకు కేకు తినిపిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ అనూరాధ

పటమట, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం వైపే తామంతా ఉన్నామంటూ ప్రజలు నంద్యాల ఉప ఎన్నికల ద్వారా స్పష్టంగా చెప్పారని కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే బందరు రోడ్డు అశోక్‌నగర్‌లోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. గద్దె అనూరాధ కేకు కోసి అందరికీ మిఠాయిలు పంచారు. కార్యకర్తలు బాణాసంచా కాల్చి నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కార్పొరేటర్లు షేక్ నజీర్ హుస్సేన్, ఎస్‌కే సహేరా భాను, దాసరి మల్లీశ్వరి, నాయకులు ముమ్మనేని ప్రసాద్, గద్దె ప్రసాద్, శాయన సత్యనారాయణ, అన్నాబత్తుని బాబి, బాబ్జి, కోడూరు ఆంజనేయ వాసు, పలువురు తెదేపా నాయకులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజా విజయానికి నిదర్శనమే

కృష్ణలంక, న్యూస్‌టుడే: నంద్యాల విజయాన్ని ప్రజా విజయంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అభివర్ణించారు. నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా విజయాన్ని పురస్కరించుకుని జిల్లా తెదేపా కార్యాలయంలో సోమవారం వేడుకలను నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, ఆళ్ల గోపాలకృష్ణ, కొల్లి నాగేశ్వరరావు, లుక్కా సాయిరాంగౌడ్‌లు పాల్గొన్నారు.

Junior Inter
STUDY PLAN
Physics

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = nC_v\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant $\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

(1–4: Core chapters in Physics)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle $(\Omega) = \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert